
ఆదివారం 5 ఏప్రిల్ 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## మాచర్ల ప్రభుత్వోద్యోగినిపై అత్యాచార యత్నం

నిందితులపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం

- వివరాలు 2 లో.



## కన్నడ సంస్కృతి సంప్రదాయం గొప్పది

- సైనికుల ప్రాణత్యాగాలు మనం ఎప్పటికీ మర్చిపోకూడదు
- పెద్దపెద్ద కలలుకని వాటి సాకారానికి కృషిచేయాలి
- చంద్రబాబును అక్రమంగా నిర్బంధించినప్పుడు అండగా నిలిచారు
- మా కుటుంబం జీవితాంతం మీకు రుణపడి ఉంటుంది
- రాష్ట్రాల మధ్య పోటీ ఉంటేనే కసి ఉంటుంది
- కుమారస్వామి విశాఖ ఉక్కును కాపాడారు
- కుమారస్వామికి ఎప్పుడూ అండగా నిలవాలి
- శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో లోకేష్

3



# లక్ష్యాల మేరకు రాజధాని పనులు



- వేగంపెంచి.. యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- ప్రతి నిర్మాణంలో ఐకానిక్ ముద్ర కనిపించాలి
- నిర్మాణ సంస్థలు కడుతోంది భవనాలు కాదు... రాజధాని
- రాజధాని పనులకు గ్రీన్ ఛానెల్ ద్వారా ఇసుక, గ్రావెల్
- జాప్యం లేకుండా ప్రభుత్వ శాఖలు, అధికారుల సమన్వయం
- అమరావతి రాజధాని పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- అగ్ని ప్రమాదాలపై సీఎం అసంతృప్తి... నిర్మాణ సంస్థలదే బాధ్యతని స్పష్టం

2

అమరావతి రాజధాని నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తిచేసి ప్రధానితో ప్రారంభోత్సవం చేస్తామని.. ఈ మేరకు పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు అధికారులు కూడా పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాజధాని నిర్మాణ పనులను ఓ కాంట్రాక్ట్ వర్క్ అన్నట్టుగా భావించవద్దని... చరిత్రలో భాగస్వాములవుతున్నట్టుగా భావించాలన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన వివిధ కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు ఉండగా... వాటిల్లో రూ. 50,943 కోట్ల పనులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌలిక సదుపాయలతోపాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయంవంటి ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో మొత్తంగా 20 వేలమంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారని అధికారులు తెలిపారు.

## మత్స్యకారులకు కూటమి అండ

కడలూరు బోట్ల అక్రమ చొరబాటును అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు

మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం

9

## జగన్‌ది విధ్వంసం... చంద్రబాబుది విజయం!

- అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి రాష్ట్రాభివృద్ధి
- జగన్ విధ్వంసానికి చెక్... అమరావతిది జయభేరి
- పార్లమెంట్‌లో 50కిపైగా పార్టీల మద్దతు... వైసీపీ వాకౌట్ షాక్
- అభివృద్ధి చేసిన చంద్రబాబు... అడ్డుకున్న జగన్
- మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల్లో చిచ్చు
- మావిగన్.. డైవర్షన్ పాలిటిక్స్ డ్రామాలో భాగం
- విశ్వసనీయతపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు
- జగన్‌పై విరుచుకుపడ్డ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

6



### భవిష్యత్ ఏఐ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి

- పాతికేళ్ల క్రితం ఐటీ విప్లవంతో తెలుగువారు ప్రపంచమంతా విస్తరించారు
- విజయవాడ ఏఐ ఫ్యూజన్ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

6




### స్త్రీ శక్తికి దన్నుగా పది సూత్రాల ప్రణాళిక

- శ్రమశక్తిలో మహిళల భాగస్వామ్యంతో సాధికారత
- సామాజిక, ఆర్థిక సమానత్వంతో మహిళలకు పెద్దపీట
- వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్

7





# లక్ష్యాల మేరకు రాజధాని పనులు

- వేగంపెంచి.. యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- ప్రతి నిర్మాణంలో ఐకానిక్ ముద్ర కనిపించాలి
- నిర్మాణ సంస్థలు కడుతోంది భవనాలు కాదు... రాజధాని
- రాజధాని పనులకు గ్రీన్ ఛానెల్ ద్వారా ఇసుక, గ్రావెల్
- జాప్యం లేకుండా ప్రభుత్వ శాఖలు, అధికారుల సమన్వయం
- అమరావతి రాజధాని పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- అగ్ని ప్రమాదాలపై సీఎం అసంతృప్తి... నిర్మాణ సంస్థలదే బాధ్యతని స్పష్టం



అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధాని నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తిచేసి ప్రధానితో ప్రారంభోత్సవం చేస్తామని.. ఈ మేరకు పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు అధికారులు కూడా పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాజధాని నిర్మాణ పనులను ఓ కాంట్రాక్ట్ వర్క్ అన్నట్టుగా భావించవద్దని... చరిత్రలో భాగస్వాములవుతున్నట్టుగా భావించాలన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన వివిధ కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలవైన పనులు ఉండగా... వాటిల్లో రూ. 50,943 కోట్ల పనులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌలిక సదుపాయలతోపాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయంవంటి ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో మొత్తంగా 20 వేలమంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారని అధికారులు తెలిపారు. అలాగే ఏ నిర్మాణ సంస్థ ఎంత మేర పనులు చేసింది... లక్ష్యాన్ని ఎంతమేరకు చేరుకున్నారనే విషయంలో పనుల వారీగా సీఎం చర్చించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపట్ల సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిర్మాణ పనులకు అవసరమైన మ్యాన్‌పవర్ విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయని కాంట్రాక్టర్లు సీఎం దృష్టికి తెచ్చారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా చాలామంది కార్మికులు వెళ్లారని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పారు. స్థానికంగా నైపుణ్యమున్న మ్యాన్ పవర్ ఎంతవరకు అందుబాటులో ఉంటుందో చూసి వినియోగించుకోవాలని సీఎం సూచించారు. రాజధాని పనుల్లో ఎంత మెషినరీని వినియోగిస్తున్నారనే అంశంపైనా సీఎం ఆరా తీశారు. రాజధాని పనుల్లో 5,580 మెషినరీ అవసరముండగా... ప్రస్తుతం 3767 మెషనరీ ఉందని అధికారులు వివరించారు. ఇవికాకుండా హాట్ మిక్స్ 16, వెట్ మిక్స్ మెషిన్లు 36, ఆర్ఎంసీ మిషన్లు 34 ఉన్నాయని తెలిపారు. వారం, నెలవారీగా టార్గెట్‌లు పెట్టుకుని రాజధాని పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను... నిర్దేశించుకున్న టార్గెట్లను విశ్లేషిస్తే... వారానికి రూ.941 కోట్ల విలువైన పనులు పూర్తి కావాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే వర్షాకాలంలో పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంది కాబట్టి... ఆలోగానే చేపట్టాల్సిన పనులను జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఎక్కువ ప్రాజెక్టులను చేపడుతున్న నిర్మాణ సంస్థలు మరింతగా దృష్టిని కేంద్రీకరించి పనులు చేయాలన్నారు. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "రాజధాని నిర్మాణమనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దు... ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములువుతున్నట్టే. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు. కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపాలి. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్టను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్ధేశించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే.. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ ఇంకా పెంచుకోవాల్సిన అవసరం ఉంది... ప్రతీ నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

## నిర్మాణ సామాగ్రికి రక్షణలో నిర్లక్ష్యమెందుకు...?


సమీక్ష సందర్భంగా ఇటీవల రాజధాని ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదాల ఘటన ప్రస్తావనకు వచ్చింది. నిర్మాణ సామాగ్రికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యంవల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయన్నారు. ఘటన జరిగిన తర్వాత కాంట్రాక్టు సంస్థలు కానీ... అధికారులు కానీ తగిన రీతిలో స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతీ అంశాన్ని వక్రీకరించేలా కొందరు రాజకీయం చేస్తున్నారని... ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జరగరాని ఘటనలు జరిగితే వెంటనే అలెర్ట్ చేయాలని ఆదేశించారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా... ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేందుకు.. బురద జల్లేందుకు, కుట్రలు పన్నేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఆయా నిర్మాణ సంస్థలు కూడా ప్రాజెక్టు మేనేజర్లుగా సమర్ధులను నియమించుకోవాలని సూచించారు. సరైన వాళ్లని నియమించుకోకుంటే... ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తాను అనుమతించనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా కలెక్టర్లకు ఆదేశాలు

రాజధాని పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక, గ్రావెల్ కొరత కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగే పరిస్థితి రాకూడదని సీఎం స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలో ఫారెస్ట్ అధికారుల కారణంగా గ్రావెల్ సరఫరాలో కొంత ఇబ్బంది ఉందని.. జిల్లా కలెక్టర్ పరిస్థితిని అర్థం చేసుకుంటున్నా... ఫారెస్ట్ అధికారులతోనే అసలు సమస్య వస్తోందనే విషయం సమావేశంలో సీఎం దృష్టికి వచ్చింది. దీనిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్‌వంటివి గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని.. ఎవరి ఒత్తిళ్లకూ గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరైనా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈమేరకు కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సమీక్షా సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

## మాచర్ల ప్రభుత్వోద్యోగినిపై
# అత్యాచార యత్నం
### నిందితులపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్యరథం): మాచర్ల పట్టణంలో ఓ ప్రభుత్వోద్యోగినిపై ఆగంతకుడు అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటనలో త్వరితగతిన నిందితుడిని అరెస్టుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు అధికారులను ఆదేశించారు. పంచాయితీరాజ్ శాఖలో కార్యాలయ సబార్డినేట్‌గా పనిచేస్తున్న మహిళ ఇంట్లోకి అగంతకుడు చొరబడి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని అధికారులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీఎం ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించినట్టు అధికారులు వివరించారు. అదనపు ఎస్పీ నేతృత్వంలో నిందితుణ్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఘటనకు సంబంధించి కొందరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నామని వివరించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మహిళలపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్న హెచ్చరిక నేరస్తులకు పంపాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

---



## రాష్ట్రంలో హైస్పీడ్ బోట్లతో గస్తీ
### సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతినకుండా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో మత్స్యకారుల సమస్య పరిష్కారానికి హైస్పీడ్ పెట్రోలింగ్ బోట్లతో చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. హైస్పీడ్ పెట్రోలింగ్ బోట్లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. తమిళనాడునుంచి బోట్ల అక్రమ చొరబాట్ల వల్ల నష్టం కలగొద్దని సీఎం పేర్కొన్నారు. బాపట్లనుంచి సూళ్లూరుపేట వరకూ ఏపీ సముద్ర జలాల్లో గస్తీ పెంచాలన్నారు. 4 హైస్పీడ్ పెట్రోలింగ్ బోట్లు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

---

# దటీజ్.. లోకేష్!

సింధనూరు (చైతన్య రథం): పెద్దలపై తనకున్న గౌరవాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ మరోసారి చాటుకున్నారు. కర్ణాటకలో పర్యటిస్తున్న ఆయన.. సింధనూరులో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ కోసం నిర్వాహకులు వేదికపై ప్రత్యేకంగా పెద్ద కుర్చీ వేశారు. పక్కనే కేంద్ర మంత్రి కుమార స్వామి సాధారణ కుర్చీలో ఆసీనులయ్యారు. ప్రత్యేక కుర్చీలో కూర్చోవాలని లోకేశ్‌కు కేంద్ర మంత్రి సూచించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన లోకేశ్.. 'పెద్దవాళ్లు మీరే ఆ కుర్చీలో కూర్చోవాలి' అని సవినయంగా చెప్పారు. అయినా కుమారస్వామి వినకపోవడంతో లోకేశ్ సాధారణ కుర్చీ వేయించుకున్నారు. పెద్దలపట్ల గౌరవప్రదంగా వ్యవహరించి లోకేశ్ అభిమానుల మనసు చూరగొన్నారు.



చైతన్యరథం

# కన్నడ సంస్కృతీ సంప్రదాయం గొప్పది

- సైనికుల ప్రాణత్యాగాలు మనం ఎప్పటికీ మర్చిపోకూడదు
- పెద్దపెద్ద కలలుకని వాటి సాకారానికి కృషిచేయాలి
- చంద్రబాబును అక్రమంగా నిర్బంధించినప్పుడు అండగా నిలిచారు
- మా కుటుంబం జీవితాంతం మీకు రుణపడి ఉంటుంది
- రాష్ట్రాల మధ్య పోటీ ఉంటేనే కసి ఉంటుంది
- కుమారస్వామి విశాఖ ఉక్కును కాపాడారు
- కుమారస్వామికి ఎప్పుడూ అండగా నిలవాలి
- శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో లోకేష్



సింధనూరు (చైతన్య రథం): "తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఇక్కడున్న తెలుగువారు అండగా నిలిచారు. మా కుటుంబం జీవితాంతం మీకు రుణపడి ఉంటుంది" అని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా సింధనూరు హోసళ్లీ క్యాంప్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ... 'ఎల్లారిగు నమస్కారా. నిమ్మ ప్రీతిగే ధన్యవాదగలు' అంటూ కన్నడలో పలకరించారు. కర్ణాటక పవిత్ర భూమి. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయం గొప్పది. కన్నడ, తెలుగు తుంబా సేమ్. నమ్మ సంస్కృతి కూడా సేమ్. ఆంధ్రా, కర్ణాటక అన్నా తమ్మన తారా" అంటూ ఆహూతులను ఆకట్టుకున్నారు.

## సైనికుల ప్రాణత్యాగాలు మనం ఎప్పటికీ మర్చిపోకూడదు

"శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా మీ అందరినీ కలవడం ఆనందంగా ఉంది. నేను ఏపీ విద్యా మంత్రిగా ఇక్కడకు రాలేదు. భారతీయ పౌరుడిగా వచ్చాను. ఇక్కడున్న విద్యార్థుల్లో ఎంతమంది డాక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, టీచర్లు, పొలిటీషియన్స్ కావాలనుకుంటున్నారు? రాజకీయ నాయకులు కావాలనుకునే వారు తక్కువగా ఉన్నారు. మీలో ఎంతమంది సైనికులు కావాలను కుంటున్నారు?ఇక్కడ మనం ప్రశాంతంగా సమావేశం అయ్యామంటే కారణం సరిహద్దుల్లోని సైనికులు. సైని కుల ప్రాణత్యాగాలు మనం ఎప్పుడూ మర్చిపోకూడ దు. ఎక్కడైనా సైనికులు కనపడితే సెల్యూట్ చేయండి" అంటూ పిలుపునిచ్చారు.

## మురళీ నాయక్ కుటుంబానికి దేశం మొత్తం అండగా నిలిచింది

"ఉగ్రవాదులు పెహల్గాంపై దాడి చేశారు. అమాయకులను చంపేశారు. అప్పుడు మన ప్రధాని నరేంద్ర మోదీ ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పారు. కానీ ఆ పోరాటంలో మురళీ నాయక్ అనే ఒక జవాన్ చనిపోయాడు. అతనిది అనంతపురం జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం. ఆ తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. మురళీ నాయక్‌కి చిన్నప్పటి నుంచి దేశభక్తి ఎక్కువ. ఆర్మీకి వెళ్తానంటే ముందు అతని తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. అప్పుడు మురళీ నాయక్ ఒక్కటే చెప్పాడు. నేను దేశం కోసం చనిపోతే దేశం మొత్తం మీకు అండగా ఉంటుంది అని. అదే జరిగింది. మురళీ నాయక్‌ని పాకిస్థాన్ ఆర్మీ చంపేసింది. దేశం మొత్తం ఆ కుటుంబానికి అండగా నిలబడింది" అని లోకేష్ చైతన్యంతో మాట్లాడారు.

## చిన్ననాటి నుంచే మహిళలను గౌరవించడం నేర్పాలి

"ఆంధ్రప్రదేశ్‌లో విలువల ఆధారిత విద్యా బోధన మొదలు పెట్టాం. సమాజంలో విలువలు తగ్గిపోతు న్నాయి. చిన్నప్పటి నుంచే విలువలు పెంచాలి అని గౌరవ ముఖ్యమంత్రి సీబీఎన్ గారు డైరెక్షన్ ఇచ్చారు. చాగంటి కోటేశ్వరరావు గారిని కేబినెట్ ర్యాంక్ ఇచ్చి అడ్వైజర్‌గా నియమించుకున్నాం. ఆయన విలువలపై పుస్తకాలు రాశారు. చిన్నప్పటి నుంచే మహిళలను గౌరవించడం నేర్పాలి. మహిళలను అవమానించే కొన్ని మాటలు ఉన్నాయి. గాజులు తొడుకున్నావా, చీర కట్టుకున్నావా, ఆడపిల్లలా ఏడుస్తావు లాంటి మాటలు ఎవరు మాట్లాడినా తప్పు అని చెప్పాలి. మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి. చాగంటి కోటేశ్వరరావు గారు ఒక గొప్ప మాట చెప్పారు. తల్లికి చెప్పలేని పని చేయకూడదు అని. చాలా సింపుల్.. బట్ పవర్ ఫుల్. అమ్మకు చెప్పలేని పని ఎప్పుడూ చేయవద్దు" అని హితవు పలికారు.

## ఎదురుదెబ్బ తగిలినా అధైర్యపడకూడదు

"ఎన్టీఆర్ మనవడు, చంద్రబాబు కొడుకు, బాలయ్య బాబు అల్లుడిని. లోకేష్‌కు ఏంటి గోల్డెన్ స్పూన్ అనుకుంటారు. కానీ నాకు ఇది అంత ఈజీగా రాలేదు. నేను తెలుగుదేశం పార్టీ 1985నుంచి గెలవని మంగళగిరి నియోజకవర్గంలో 2019లో పోటీచేసి ఓడిపోయాను. జీవితంలో ఓటమి అనేది సహజమే. కానీ ఆ ఓటమి ద్వారా పాఠాలు నేర్చుకోవాలి. ఆ తర్వాత ఐదేళ్లు కష్టపడ్డాను. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోనే మూడో అత్యధిక మెజార్టీ 91వేల ఓట్ల మెజార్టీతో గెలిచాను. నేటి పిల్లలు చాలా సెన్సిటివ్‌గా మారిపోయారు. ఒక్క ఎగ్జామ్‌లో ఫెయిలైతే ఏకంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని, జీవితంలో ఎదురుదెబ్బలు తగిలాయని అధైర్యపడకూడదు. ఆ ఎదురుదెబ్బే మనలో కసిపెంచాలి. అహర్నిశలు కష్టపడాలి. అనుకున్నది సాధించాలి. ఫెయిల్ అంటే ఫస్ట్ ఎటెమ్ట్ ఇన్ లెర్నింగ్. కర్ణాటక విద్యార్థులు చాలా తెలివైన వారు, క్రమశిక్షణ కలిగి ఉంటారు. మీ భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుంది. మీరు దేశ భవిష్యత్. పెద్దపెద్ద కలలు కని వాటి సాకారానికి కృషిచేయాలి" అని లోకేష్ పిలుపునిచ్చారు.

## చంద్రబాబును అక్రమంగా నిర్బంధించినప్పుడు అండగా నిలిచారు

"నేను కర్ణాటక వచ్చినట్టు లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్టుంది. పెద్దఎత్తున నాకు ఘనస్వాగతం పలికారు. ఇక్కడ ఆంధ్రాలో జన్మించిన వారున్నారు. కర్ణాటకకు వలస వచ్చారు. ఆంధ్రప్రదేశ్ అంటే ఇష్టమైనా కర్ణాటకను కన్నతల్లిలా భావిస్తారు. ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మీరు ఎంత కష్టపడ్డారో నేను చూశాను. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు కర్ణాటకలో ఉన్న తెలుగువాళ్లు రోడ్లపైకి వచ్చి మాకు అండగా నిలిచారు. సింధనూరులో 10వేల మందితో ర్యాలీ చేశారు. రాయచూర్, గంగావతిలో పెద్దఎత్తున ఆందోళన చేశారు. మీకు అవి ర్యాలీలుగా కనిపించవచ్చు. కానీ మా కుటుంబానికి అవి కొండంత బలం. దేశంలోనే కాదు.. ప్రపంచంలోని తెలుగువారంతా మాకు అండగా నిలిచారు. మా జీవితాంతం మీకు రుణపడి ఉంటాం. ఎన్నికల్లో కూడా మీరు రాష్ట్రానికి వచ్చి పనిచేశారు. భారీ మెజార్టీతో గెలిచాం. ఇందుకు మా కుటుంబం మీకు రుణపడి ఉంటుంది" అని లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## సింధనూరు రికార్డ్స్ ఎవరూ బ్రేక్ చేయలేరు

"సింధనూరు ఎడ్యుకేషన్‌లో నెం.1. ఆటోమొబైల్, రైస్ ప్రొడక్షన్, హయ్యస్ట్ ట్యాక్స్ పేయింగ్‌లో నెం.1. సింధనూరు రికార్డ్స్ ఎవరూ బ్రేక్ చేయలేరు. సింధనూరులో శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ కూడా నెం.1 కావాలని కోరుకుంటున్నా. ఇక్కడికి వలస వచ్చిన తెలుగువారు సొంత నిధులతో నిరుపేదలకు విద్య, వైద్యం అందించారు. ఈ సేవా దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఇక్కడున్న తెలుగువారిని కోరుతున్నా" అని లోకేష్ పిలుపునిచ్చారు.

## రాష్ట్రాల మధ్య పోటీ ఉంటేనే కసి ఉంటుంది

"ఇక్కడికి వచ్చినప్పుడు నా పాత రోజులు గుర్తువచ్చాయి. అప్పుడు కర్ణాటక సీఎంగా ఎస్ఎం కృష్ణ గారు ఉండేవారు. ఉమ్మడి ఏపీలో సీబీఎన్ గారు సీఎంగా ఉండేవారు. ఇద్దరిమధ్య హెల్దీ కాంపిటీషన్ ఉండేది. ఎవరు ఏ కంపెనీని తమ రాష్ట్రానికి తీసుకెళ్తారో అని పోరాడేవారు. ఆ పోటీయే వారిలో కసి పెంచింది. ఆ పోటీ వల్లే అటు ఉమ్మడి ఏపీ, ఇటు కర్ణాటక అద్భుతంగా అభివృద్ధి చెందాయి. కాంపిటీషన్ ఉంటేనే కసి ఉంటుంది" అని అన్నారు.

## కుమారస్వామి విశాఖ ఉక్కును కాపాడారు

కుమారస్వామి కుటుంబంతో మాకు మంచి అనుబంధముంది. దేవగౌడతో సీబీఎన్‌కు మంచి అనుబంధముంది. ఆనాడు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు ఉంటే.. దేశ ప్రధానిగా దేవగౌడ ఉన్నారు. వారిద్దరూ కలిసికట్టుగా అద్భుత మైన సంస్కరణలు తీసుకువచ్చారు. దేశాన్ని అభివృద్ధి చేశారు. 30ఏళ్ల తర్వాత నేను కుమారస్వామితో మాట్లాడటం జరిగింది. గత పాలకుల అవినీతివల్ల విశాఖ ఉక్కు పరిశ్రమ అనేక ఇబ్బందులు పడింది. చివరకు ప్లాంట్ మూయడమో, విక్రయించే పరిస్థితి వచ్చింది. ఏపీకి మద్దతుగా నిలుస్తానని, విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కానివ్వబోమని కుమారస్వామి మాట ఇచ్చారు. మాట నిలబెట్టుకున్నారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏకంగా అనకాపల్లికి వచ్చింది. లక్ష ఉద్యోగాలు రానున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏపీకి రావడం వెనుక కుమార స్వామి పాత్ర ఉంది. కుమారస్వామి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కశాఖ మంత్రిగా ఉండటం దక్షిణ భారతదేశం చేసుకున్న అదృష్టం. మీకు అన్ని విధాల మద్దతుగా ఉంటాం. దక్షిణ భారతదేశ, కర్ణాటక, ఏపీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం. దేశానికి గర్వకారణంగా నిలుద్దాం" అని లోకేష్ భావోద్వేగంగా ప్రకటించారు.


## కుమారస్వామికి ఎప్పుడూ అండగా నిలవాలి

కుమారస్వామికి ఎమోషన్స్ ఎక్కువ. మనసులో ఉంది చేసేస్తారు. అందరూ అది బలహీనత అంటారు. అది మన కుమారస్వామి బలమని చెబుతున్నా. మనందరం కలిసికట్టుగా కుమారస్వామికి అండగా నిలబడాలి. మనకు ఎప్పుడు కష్టం వచ్చినా ఆయన అండగా నిలిచారు. కాబట్టి నాడు, నేడు, ఎప్పుడూ కుమారస్వామికి మనందరం అండగా నిలవాలి. శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. దేశంలో ఉత్తమ సైనిక స్కూల్స్‌లో ఒకటిగా నిలవాలని కోరుకుంటున్నాను. ఎలాంటి సపోర్ట్ కావాలన్నా నేను అండగా ఉంటాను. నేను కూడా ఈ దేశ పౌరుడినే. నేను కర్ణాటక చిన్న తమ్ముడిని. అన్నివేళలా అండగా ఉంటాను. ఎన్నో ఏళ్లుగా ఈ పాఠశాలను విజయవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు నా అభినందనలు. కర్ణాటక కేవలం ఒక రాష్ట్రం మాత్రమే కాదని, మనదేశానికి బలమని మంత్రి పేర్కొన్నారు. ఘనస్వాగతం పలికిన తెలుగువారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దీనిని జీవితాంతం గుర్తుపెట్టుకుంటానని.. మీకు జీవితాంతం రుణపడి ఉంటా'నని మంత్రి లోకేష్ చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెడ్‌డీ కుమారస్వామి, కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్‌తో పాటు విశాఖ ఎంపీ శ్రీభరత్, కర్ణాటక వైద్య విద్య, నైపుణ్యాభివృద్ధి మంత్రి శరణ్ ప్రకాష్ పాటిల్, కర్ణాటక కన్నడ, సాంస్కృతిక మంత్రి శివరాజ్ ఎస్. తంగడగి, కర్ణాటక చిన్న నీటిపారుదల మంత్రి ఎన్.ఎస్ బోసురాజు, కొప్పళ మాజీ ఎంపీ కే.విరూపాక్షప్ప, కర్ణాటక మాజీ మంత్రి, కేవోఎఫ్ (బెంగళూరు) ప్రెసిడెంట్ వెంకటరావు నాడగౌడ, కర్ణాటక మాజీ ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లీ, కొప్పళ ఎంపీ కే.రాజశేఖర్ బసవరాజ్ హిట్నాల్, రాయచూర్ ఎంపీ జి.కుమార్ నాయక్, సింధనూరు ఎమ్మెల్యే హంపనగౌడ బాదర్లీ, ఎమ్మెల్సీ బసవగౌడ బాదర్లీ, అమృత కన్ స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్(బెంగళూరు) వ్యవస్థాపకులు పీవీ రావు, శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ బి.వెంకటరావు, డైరెక్టర్లు, సింధనూరు స్థానిక తెలుగు ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం

# కర్ణాటకలో లోకేష్ పర్యటన

## సింధనూరులో స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి



సింధనూరు(చైతన్యరథం): కర్ణాటకలో ఏపీ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శనివారం పర్యటించారు. రాయచూర్ జిల్లా సింధనూరు గంగావతి రోడ్డు హోసల్లీ క్యాంపులోని తెలుగుసంఘం కళ్యాణమండపంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామా రావు కాంస్య విగ్రహాన్ని కేంద్రఉక్కుశాఖ మంత్రి హెచ్.డీ కుమారస్వామి, కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా కళ్యాణ మండపం ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు, స్థానిక తెలుగుసంఘం నాయకులు, తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పట్ల నిర్వాహకులను అభినందించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన సమయంలో సింధనూరు, రాయచూర్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలు అండగా నిలిచారు. మీ రుణం తీర్చుకునేందుకే ఇక్కడకు వచ్చాను.తెలుగువారు ఎక్కడున్నా టీడీపీ అండగాఉంటుంది. కుమారస్వామి పక్కన నిల్చునే అదృష్టం నాకు కలిగింది. తెలుగువారి మద్దతకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్‌ను శాలువా, ప్రత్యేక జ్ఞాపిత కో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్ తదితరులు పాల్గొన్నారు.


















# సింధనూరులో శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ వేడుకలు

- ఏపీ మంత్రి లోకేష్‌పట్ల అభిమానం చాటుకున్న ఆహూతులు
- మార్గం వెంబడి పెద్దఎత్తున అభిమానుల ర్యాలీలు
- హాజరైన కేంద్రమంత్రులు కుమారస్వామి, సంజయ్ సేథ్



సింధనూరు (చైతన్య రథం): కర్ణాటక రాయచూర్ జిల్లా సింధనూరులోని హోసల్లీ క్యాంప్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ వేడుకకు విద్య, ఐటీ మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా స్కూల్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు, స్థానిక తెలుగు ప్రజలు ఘనస్వాగతం పలికి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర ఉక్కు మంత్రి హెచ్.డీ కుమారస్వామి, కేంద్ర రక్షణ సహాయమంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను మంత్రి లోకేష్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో బసవేశ్వర స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ హాస్టల్ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి మంత్రి లోకేష్ ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సైనిక్ స్కూల్ తరగతి గదులను, సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన దివంగత డాక్టర్ దండమూడి రాధాకృష్ణ జ్ఞాపకార్థం పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన రాధాకృష్ణ కళాధామ పేరిట ఓపెన్ ఆడిటోరియంను వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, కర్ణాటక వైద్య విద్య, నైపుణ్యాభివృద్ధి మంత్రి శరణ్ ప్రకాష్ పాటిల్, కర్ణాటక కన్నడ, సాంస్కృతిక మంత్రి శివరాజ్ ఎస్. తంగడగి, కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్ బోసురాజు, సింధనూరు ఎమ్మెల్యే హంపనగౌడ బాదర్లీ, శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ బి.వెంకటరావు, డైరెక్టర్లతోపాటుతో వివిధ పార్టీల నేతలు, సింధనూరు స్థానిక తెలుగు ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొన్నారు.

## లోకేష్‌పై వెల్లువెత్తిన అభిమానం.. ర్యాలీలు

మంత్రి నారా లోకేశ్ కర్ణాటకలో పర్యటిస్తున్నారు. యువగళం జెండాలతో జై లోకేశ్ అంటూ అక్కడి తెలుగువారు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రాయచూర్ జిల్లా సింధనూర్లో బైక్ ర్యాలీలో లోకేశ్ పాల్గొన్నారు. ఎంజీ సర్కిల్ నుంచి గంగావతి రోడ్డు వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో కేంద్ర మంత్రులు కుమారస్వామి, సంజయ్ సేథ్ పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేస్తూ మంత్రి లోకేశ్, కేంద్ర మంత్రులు ముందుకు సాగారు. సింధనూరులో తెలుగు వారి యాజమాన్యంలోని శ్రీకృష్ణ దేవరాయ విద్యా సంస్థకు కేంద్ర ప్రభుత్వ సైనిక్ స్కూలు మంజూరు కావడంతో దాని ప్రారంభోత్సవం వేడుకలో పాల్గొన్నారు.






















# జగన్‌ది విధ్వంసం... చంద్రబాబుది విజయం!

- అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి రాష్ట్రాభివృద్ధి
- జగన్ విధ్వంసానికి చెక్... అమరావతిది జయభేరి
- పార్లమెంట్‌లో 50కిపైగా పార్టీల మద్దతు... వైసీపీ వాకౌట్ షాక్
- అభివృద్ధి చేసిన చంద్రబాబు... అడ్డుకున్న జగన్
- మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల్లో చిచ్చు
- మావిగన్.. డైవర్షన్ పాలిటిక్స్ డ్రామాలో భాగం
- విశ్వసనీయతపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు
- జగన్‌పై విరుచుకుపడ్డ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి/ మంగళగిరి (చైతన్య రథం) రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలు చూస్తే జగన్ పాలన పూర్తిగా విధ్వంసానికి ప్రతీకగా నిలిచిందని, అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి పునర్నిర్మాణం విజయపథంలో దూసుకెళ్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వం బాధ్యతని, గతవారం రోజులుగా 5 కోట్ల మంది ప్రజలు ఆనందోత్సవాలతో పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో పార్లమెంట్, రాజ్యసభలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య రామమందిరం, సీఏఏ, వక్ఫ్ బిల్లు సవరణ, మతమార్పిడి వ్యతిరేక చట్టాలువంటి అనేక అంశాలపై రాజకీయ పార్టీల మధ్య విభేదాలు వచ్చినా ఎక్కడా ఏకాభిప్రాయం రాలేదన్నారు. అయితే అమరావతి చట్టబద్ధత విషయంలో దేశంలోని 50కి పైగా రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించి పార్లమెంట్‌లో వాకౌట్ చేసిందని విమర్శించారు. తెలుగు జాతి రాజధాని అమరావతిపై జగన్మోహన్‌రెడ్డికి ఉన్న కక్ష చరిత్ర చూస్తే అర్థమవుతుందని, చంద్రబాబు ఎప్పుడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా 5 కోట్లమంది ఆంధ్రుల అభివృద్ధినే దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నష్టం జరగకుండా చివరి నిమిషం వరకు పోరాడిన నాయకుడు చంద్రబాబేనని గుర్తుచేసి, అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడదీసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రాంతాలు, వర్గాల మధ్య విభేదాలు రాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తీసుకొచ్చి, హైదరాబాద్‌లో 13 గంటల పాటు ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి అందరి అభిప్రాయంతోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారని తెలిపారు. ఆ సమయంలో వైసీపీ కూడా అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపిందని, "ఇక్కడే ఇల్లు కట్టుకుంటాను, రాజధానిని మార్చను" అన్న జగన్ అధికారంలోకి వచ్చాక మాట మార్చి అమరావతిని శ్మశానం, ఎడారి అంటూ దూషించారని, ఒక జాతి, కులంపై నీచ వ్యాఖ్యలు చేయించారని మండిపడ్డారు. అమరావతిలో అవినీతి జరిగిందని ఆరోపించినా ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, రాజధాని విషయంలో తొమ్మిది సార్లు మాట మార్చారని విమర్శించారు. అమరావతిని నమ్మి 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ కావడంతో ప్రభుత్వ ఖజానా నుంచి రూపాయి ఖర్చు అవసరం లేదన్నారు.

2014-2019 మధ్య టీడీపీ హయాంలో 54 వేల కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేశామని, కానీ 2019లో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అప్పుల మయం చేసి అభివృద్ధిని పాతరేసారని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 18 నెలల్లోనే జగన్ చేసిన విధ్వంసాన్ని సరిచేసే పనులు ప్రారంభించి అమరావతి అభివృద్ధి, భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్ట్ నిర్మాణం, కొత్త పెట్టుబడులు తీసుకువస్తున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్‌ను 18 నెలల్లో పూర్తి చేసి త్వరలోనే ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేస్తామని, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను 13 వేల కోట్లతో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లామని చెప్పారు. రాయలసీమలో లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోయిందని అబద్ధాలు చెప్పిన వైసీపీని తప్పుబట్టి, 18 నెలల్లోనే సీమలో 2,200 కోట్లతో పనులు చేపట్టి కుప్పం వరకు నీరు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రజల ఆనందాన్ని చెడగొట్టేందుకు "మావిగన్" అనే కొత్త నాటకంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, జగన్‌కు వైసీపీలోనే మద్దతు లేదని, ప్రజలు ప్రశ్నిస్తే రాజకీయాల్లో ఉండలేరని హెచ్చరించారు. అమరావతి తెలుగు ప్రజల భవిష్యత్తు అని స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు, అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మీడియా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

---

# భవిష్యత్ ఏఐ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి

- పాతికేళ్ల క్రితం ఐటీ విప్లవంతో తెలుగువారు ప్రపంచమంతా విస్తరించారు
- గత వైసీపీ విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది
- కూటమి వచ్చాక ఒక్కోమెట్టు ఎక్కుతూ అభివృద్ధి సాధిస్తోంది
- విజయవాడ ఏఐ ఫ్యూజన్ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర




విజయవాడ (చైతన్యరథం): నిన్నటి వరకు ప్రపంచాన్ని ఐటీ రంగం శాసిస్తే.. నేడు ఏఐ యుగం మొదలైంది. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్లాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈమేరకు విజయవాడ ఏ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఏఐ ఫ్యూజన్ (అమరావతి ప్రాంతంలో తొలి ఏఐ సమ్మిట్) ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. "పాతికేళ్ల క్రితం ఐటీ గురించి ముందుగానే గుర్తించి, వచ్చిన చిన్న అవకాశాలతో హైదరాబాద్‌కు అనేక ఐటీ కంపెనీలను తీసుకొచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో లక్షలాది తెలుగు వారు అత్యున్నత స్థానాలకు ఎదిగారు. ఇప్పుడు ఏఐలో అంతటి గొప్ప అవకాశాలు రాబోతున్నాయి. ఈ అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలి. మన పిల్లలకు అవసరమైన సాంకేతిక జ్ఞానం అందించాలి. తద్వారా భవిష్యత్తును నిర్దేశించుకోవాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. "వైసీపీ పాలనలో రాష్ట్రం అనేక విధాలుగా నష్టపోయింది. సుమారు 800 కంపెనీలు రాష్ట్రంనుండి వెళ్లిపోయాయి. పెట్టుబడిదారులు ఏపీకి రావాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. కూటమి అధికారంలోకి రాగానే పెట్టుబడిదారుల్లో మళ్లీ నమ్మకం కలిగించేలా 27 పాలసీలు తెచ్చాం. ఫలితంగా ఏపీకి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. గత రెండేళ్లలో దేశానికి వచ్చిన పెట్టుబడులలో 25శాతం ఏపీకే దక్కాయంటే.. అది నాయకుడు చంద్రబాబుపై ఉన్న నమ్మకం. మన విజన్‌పై ఉన్న గౌరవం" అన్నారు. "ప్రత్యేకంగా మన రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో తీసుకున్న నిర్ణయాలు పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలు కల్పిస్తున్నాయి. దేశం మొత్తంలో ఒక గిగావాట్ డేటా ఉంటే.. ఏపీలో ఇప్పటికే మూడు గిగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లు వచ్చాయి. మరో మూడు గిగావాట్ల డేటా సెంటర్లు రాబోతున్నాయి. ఇదంతా ముఖ్యమంత్రి ముందు చూపు కారణంగానే అని చెప్పడానికి గర్వంగా ఉంది" అన్నారు.

"ఏపీలో పుట్టిన కొంతమంది దుర్మార్గులు అమరావతి అక్కరలేదు అంటుంటే.. దేశం మొత్తం అమరావతే ఆంధ్రుల రాజధాని అని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఏపీకి రాజధాని ఉండాల్సిన అవసరం లేదన్నట్లుగా జగన్‌రెడ్డి వ్యాఖ్యానించడం.. మావిగన్ అంటూ విచిత్ర ప్రతిపాదనలు తెరపైకి తేవడం సిగ్గుచేటు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అమరావతి, పోలవరం సహా అనేక ప్రాజెక్టుల్ని నిర్వీర్యం చేశారు. కానీ నేడు కూటమి అధికారంలోకి రాగానే పోలవరం పనుల్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పుష్కరాలనాటికి పూర్తి చేయబోతున్నాం. కేంద్ర సహకారంతో అమరావతి నిర్మాణాన్ని వేగవంతంగా చేస్తున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ కాకుండా కాపాడుకున్నాం. కేంద్రం నుండి రూ.11 వేల కోట్ల ఆర్థిక సాయంతో లాభాల బాటలోకి తెచ్చాం.

అదే ప్రాంతంలో అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన చేసుకున్నాం. తద్వారా లక్షమందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి" అని కొల్లు పేర్కొన్నారు. "ఇక రాయలసీమలో ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాలను అభివృద్ధి చేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 పోర్టుల్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాం. గతంలో ముఖ్యమంత్రి ఏఐ, బ్లాక్ చైన్ టెక్నాలజీ అంటే అర్థం కాలేదు. కానీ.. నేడు వాటిని మన రాష్ట్రానికే తీసుకొచ్చారు. చంద్రబాబు ఆలోచనలకు తగ్గట్లుగా ముందుకు వెళ్తే మనదే విజయం" అని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

# స్త్రీ శక్తికి దన్నుగా పది సూత్రాల ప్రణాళిక

- శ్రమశక్తిలో మహిళల ఇతోధిక భాగస్వామ్యంతో సాధికారత
- సామాజిక, ఆర్థిక సమానత్వంతో జనాభా స్థిరీకరణలో మహిళలకు పెద్దపీట
- వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



అమరావతి (చైతన్య రథం): పలు సామాజిక, ఆర్థిక పరిమితులతో వివక్షకు గురవుతున్న మహిళలకు సాధికారిత (ఎంపవర్మెంట్) ద్వారా రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం కల్పించడానికి ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళిక రూపొందించింది. సుదీర్ఘ కాలంపాటు రాష్ట్ర సమగ్ర ప్రగతికి బాటలవేసే దిశగా ప్రభుత్వం రూపొందించిన నూతన 'జనాభా స్థిరీకరణ' విధానంలో భాగంగా మహిళా సాధికారత కోసం 10 సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించినట్టు వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.. "రాష్ట్ర ప్రగతికి కీలకమైన నూతన జనాభా నిర్వహణలో మహిళల కీలక పాత్రను గుర్తించిన కూటమి ప్రభుత్వం పక్కా విధానాన్ని రూపొందించింది. గర్భధారణ మరియు శిశు సంరక్షలను మహిళా హక్కుగా గుర్తించిన ప్రభుత్వం అన్ని దశల్లోనూ అండగా ఉండి, అనుకూల వాతావారణాన్ని కల్పించి, లింగ వివక్షకు తెరిదించింది. సమాజా వికాసంలో మహిళా శక్తికి తమ పాత్రను పూర్తిస్థాయిలో నిర్వహించేలా చూసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది" అని మంత్రి పేర్కొన్నారు.

### స్త్రీశక్తి ఆవిష్కరణకు పది సూత్రాలు

మహిళల జీవనంలోని అన్ని దశల్లోనూ నాణ్యమైన సేవల్ని అందుబాటులో ఉంచి వారికి సమగ్ర ఆరోగ్య రక్షణ కల్పించడం, సంతాన ప్రాప్తి హక్కును సరైన విధానంలో సాకారం చేయడం, ఆర్థిక స్వావలంబనకు వారికి ఎదురవుతున్న ఆటంకాలను తొలగించడం, శిశు సంరక్షణలో పురుషుల్ని భాగస్వాములు చేయడం ఈ పది సూత్రాల ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని మంత్రి సత్యకుమార్ వివరించారు.

### స్త్రీ అనుకూల పనివాతావరణ కల్పన

పురుషులతో పాటు సమానంగా మహిళలు ఆర్థిక ఉత్పాదక శక్తిగా ఆవిర్భవించేందకు ఎదురవుతున్న ఆటంకాలను తొలగించేందుకు ప్రభుత్వం సమాయత్త మైంది. ఇందులో భాగంగా... ఆరేళ్ల వయసు వరకు శిశువుల సంరక్షణ కోసం 50 మందికి పైగా ఉద్యోగులుండే ప్రతి చోటా శిశు పాలనా కేంద్రాల్ని (క్రెష్‌లు) ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి ఆ దిశగా చర్యల్ని ప్రతిపాదించిం దని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వాటితోపాటు... ప్రతి లక్ష జనాభాకు ఒకటి చొప్పున 'వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్'ను పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోబడతాయి.

ప్రస్తుతం... శిశు పాలనా కేంద్రాల బాధ్యత ప్రధానంగా మహిళలపైనే ఉంటోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రస్తుత సామాజిక విలువల్లో తగు చైతన్య కార్యక్రమాల ద్వారా మార్పు తెచ్చి 'శిశు పాలనలో సమాజ బాధ్యత' అన్న నినాదం ద్వారా పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ మార్పు తేవాల్సి ఉంటుందని మంత్రి అన్నారు. ఈ దిశగా ప్రస్తుతం అమలులో ఉన్న 180 రోజుల ప్రసూతి సెలవులను (మెటర్నటీ లీవ్) 12 నెలల పేరెంట్ హుడ్ లీవ్‌గా తల్లిదండ్రులిద్దరూ సమానంగా వాడుకునే వీలు కల్పిస్తామని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

### సంతాన ప్రాప్తి హక్కు గుర్తింపు

సంతాన ప్రాప్తి హక్కు ప్రతి జంట ఆకాంక్ష. హక్కు అని, అయితే రాష్ట్రంలో దాదాపు 12 లక్షల కుటుంబాలు సంతాన వైఫల్యంతో పలు సమస్యలకు గురవుతున్నారని, ఈ సమస్యకు పరిష్కారంగా అట్టి కుటుంబాలకు సంతానోత్పత్తి సేవల్ని ఉచితంగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పేర్కొన్నారు. సాలీనా 50,000 కుటుంబాలకు ఈ సేవల్ని ఉచితంగా అందజేసే విధంగా ప్రభుత్వం తగు చర్యల్ని తసుకుంటుందని ఆయన అన్నారు. దేశంలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ సేవలకు శ్రీకారం చుడతామని మంత్రి తెలిపారు. ఇందు నిమిత్తం దేశంలో తొలిసారిగా

'మాతృత్వ' పథకం కింద 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ రిప్రొడక్టివ్ హెల్త్ ' ను ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో పాటు ఈ సేవలకు సంబంధించి 6 నెలల డిప్లొమా కోర్సు, సంవత్సరం పాటు సాగే అడ్వాన్స్‌డ్ కోర్సులను ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో సాలీనా దాదాపు నాలుగు వేల మంది ప్రసూతి వైద్యులు పట్టాలు పుచ్చుకుంటున్నారని, వారికి సంతానోత్పత్తి సేవలందించడంలో నైపుణ్యాన్ని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

### మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ

పిన్న వయసులో గర్భధారణ, పౌష్టికాహార లోపం, అధిక సంఖ్యలో సిజేరియన్ జననాలు, భారీ స్థాయిలో మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, తరచుగా ప్రసవాల కారణంగా మాతృమూర్తులు అనారోగ్యానికి గురవడాన్ని గుర్తించిన ప్రభుత్వం పరిష్కార లక్ష్యాలను నిర్దేశించినట్లు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యంగా... గర్భధారణకు ముందు, అనంతర చర్యల పట్ల మహిళలకు తగు కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుతం మహిళలకు 70 శాతం వరకు జరుగుతున్న కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ఐదేళ్లలో 50 శాతానికి తగ్గించాలన్నారు. మహిళల జననాంగాల్లో వాడే గర్భ నిరోధక పరికరాలు, ఇంజెక్షన్ల ద్వారా గర్భ నిరోధక మందులు, మాత్రల వినియోగాన్ని పెంచడం, సరైన అవగాహనతో శిశు జననాల మధ్య తగు వ్యవధి ఉండేలా చూడడంపై దృష్టి పెట్టాలన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో 68 శాతం వరకు సిజేరియన్లు జరుగుతున్నాయని, తగు చర్యల ద్వారా వీటిని ఐదేళ్లలో 40 శాతానికి తగ్గించాల్సిన అవసరముందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నొక్కి వక్కాణించారు. రాష్ట్రంలో పిన్న వయసులో గర్భ ధారణ దాదాపు 9 శాతంగా నమోదవుతోందని, దీన్ని 3 శాతానికి తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు.

### కేర్ ఎకానమీ వర్క్ ఫోర్స్

కుటుంబ నియంత్రణ ఆధారిత సాంప్రదాయ జనాభా నియంత్రణకు భిన్నంగా జానాభా స్థిరీకరణకు అవలంబించాల్సిన ప్రభుత్వ ప్రతిపాదిత నూతన విధానంలో 'జనాభా భద్రత' (పాపులేషన్ కేర్) ప్రధానమన్న మంత్రి, ఈ దిశగా 'కేర్ సర్వీసెస్' అందించే సహాయకులను భారీస్థాయిలో అందుబాటులోకి తేవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ దిశగా మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. స్వయం సహాయక బృందాలను సామాజిక, ఆర్థిక మార్పు సాధకాలుగా రూపొందించవచ్చన్నారు. శిశు సేవలు, వృద్ధాప్య సేవలందించే వారికి మంచి డిమాండ్ ఉంటుందన్న మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్, సాలీనా 5,000 చొప్పున శిశు సహాయక సేవలు , వృధ్యాప్య సేవలందించేవారిని తయారు చేస్తామన్నారు. ఇందుకోసం తగు సర్టిఫికేషన్ కొరకు కోర్సులు ప్రారంభించి, సర్టిఫికెట్ పొందిన వారిని ప్రభుత్వ కేర్ సంస్థలు, ఇతర అవసరాలున్న చోట నియమిస్తామన్నారు.

### శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం పెంపు

ఆర్థిక ఉత్పాదకతకు సహకరించే శ్రామిక శక్తి (వర్క్ ఫోర్స్ పార్టిసిపేషన్)కు సంబంధించి మహిళల్లో భాగస్వామ్యం కేవలం 31శాతం మాత్రమే ఉండడంపై మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పురుషులతో సమానంగా మహిళల్లో వర్క్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటును 61 శాతానికి పెంచాల్సి ఉందని, దీనివలన రాష్ట్ర స్థూల ఉత్పత్తి 15 శాతం పెరుగుతుందని ఆయన అన్నారు. దీనికోసం ప్రవేశ ఆటంకాలు, ప్రతికూల పని పరిస్థితులు, లింగ వివక్షకు దారితీసే సామాజిక విలువలు, శిశువుల పెంపకానికి పురుషులు దూరంగా ఉండడానికి గల కారణాలను సత్వరమే నిర్మూలించాలని, అందుకు తగిన

# మత్స్యకార సంక్షేమానికే పెద్దపీట

- మత్స్యకారుల పొట్టకొట్టాడు జగన్‌రెడ్డి
- దుర్మార్గ జీవోను రద్దు చేసింది కూటమి
- గస్తీ బోట్లను గాడిన పెడుతున్నాం..
- తమిళనాడు బోట్ల చొరబాటుకు చెక్
- షిప్ బిల్డింగ్ పరిశ్రమతో యువతకు వేలాది ఉద్యోగాలు
- మీడియా సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర



మంగళగిరి (చైతన్య రథం): ఆంధ్రరాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తెలుగుదేశం ఆవిర్భవించిందని, నాడు ఎన్టీఆర్ నుంచి నేడు చంద్రబాబు, లోకేష్ వరకు అదే బాటలో నడుస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం 'ఎన్టీఆర్ భవన్'లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మత్స్యకారుల పొట్టకొట్టిన చరిత్ర వైసీపీదేనని, ఈరోజు వారు కారుస్తున్నవి 'మోసలి కన్నీరు' అని మండిపడ్డారు.

### సరిహద్దుల్లో గస్తీ - వైసీపీ నిర్లక్ష్యం

నెల్లూరు జిల్లాలో తమిళనాడు బోట్ల చొరబాటు అనేది దశాబ్దాల సమస్య. గతంలో చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి 18 కోస్ట్ గార్డ్ బోట్లను రాష్ట్రానికి తీసుకువచ్చారు. కానీ, 2019–24 మధ్య జగన్ ప్రభుత్వం ఆ బోట్ల మెయింటెనెన్స్‌ను పూర్తిగా గాలికొదిలేయడం వల్ల అవన్నీ రిపేర్లకు గురై మూలనపడ్డాయి. కూటమి ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నిధులు కేటాయించారు. ఇప్పటికే 600 హార్స్‌పవర్ సామర్థ్యంగల శక్తివంతమైన బోట్లను రంగంలోకి దించాం. జూన్ 15నాటికి పూర్తిస్థాయిలో గస్తీని ఏర్పాటు చేసి, ఒక్క తమిళనాడు బోటు కూడా మన జలాల్లోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు.

### జివ్వలదిన్నె హార్బర్ -వైసీపీ తప్పుడు ప్రచారం

"జివ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేశారంటూ వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదు. అక్కడ రక్షణ అవసరాల కోసం బోట్లను తయారు చేసే 'సాగర్ షిప్పింగ్' అనే భారీ పరిశ్రమ వస్తోంది. దీనివల్ల వేల కోట్ల పెట్టుబడులతోపాటు స్థానిక మత్స్యకార యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. హార్బర్‌లోవున్న 1900 మీటర్ల జట్టీలో కేవలం 175 మీటర్లు మాత్రమే వారికి కేటాయించాం. మిగిలినచోట 2000 బోట్లు నిలబెట్టుకునే సౌకర్యం మత్స్యకారులకే ఉంటుంది. పరిశ్రమలు రావడం, మత్స్యకారుల జీవితాలు మారడం జగన్‌రెడ్డికి ఇష్టం లేదా?" అని మంత్రి ప్రశ్నించారు.

### మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

"వైసీపీ తెచ్చిన నల్లచట్టం జీవో నంబర్ 217ను కూటమి ప్రభుత్వం రాగానే రద్దు చేసి మత్స్యకారులకు స్వేచ్ఛను ఇచ్చింది. 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చే విధానాన్ని తెచ్చింది కూడా చంద్రబాబే. వేట నిషేధ సమయంలో ఇచ్చే రూ.20,000 సాయాన్ని, ఆయిల్ సబ్సిడీని సకాలంలో అందిస్తున్నాం. పీఎం మత్స్య సంపద యోజన కింద 60శాతం సబ్సిడీతో బోట్లు, వలలు, ఇంజన్లు అందిస్తూ మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచుతున్నాం. మత్స్యకారులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

చైతన్యరథం

# అత్యంత నాణ్యంగా మధ్యాహ్న భోజనం

- ప్రతి విద్యార్థికి సరైన పోషకాహారం అందించేలా ఏర్పాట్లు
- సన్నబియ్యం, ఆకుకూరలతో ప్రత్యేక భోజనం
- 155 కేంద్రాల్లో సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా నాణ్యమైన ఆహారం
- పెనమలూరు జెడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించిన మంత్రి కొల్లు



విజయవాడ (చైతన్య రథం): ప్రభుత్వ స్కూళ్లలో చదివే ప్రతి పిల్లవానికీ నాణ్యమైన భోజనం అందించే లక్ష్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈమేరకు పెనమలూరు నియోజకవర్గం పెనమలూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. స్కూల్ స్టోర్‌రూం పరిశీలించి సరుకుల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతను దగ్గరుండి పరిశీలించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం స్కూల్లో విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను పరిశీలించారు.

“వైసీపీ హయాంలో మధ్యాహ్న భోజనం అంటేనే విద్యార్థులు భయపడే పరిస్థితి దాపురించింది. రేషన్ బియ్యంతో అన్నం వండడంతో ముద్దలుగా మారి తినడానికి ఇబ్బందిపడే పరిస్థితి నెలకొంది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సన్నబియ్యంతో కూడిన ప్రత్యేక మెనూ ప్రకటించాం. ప్రతి విద్యార్థికి అన్ని రకాల పోషకాలతో కూడిన ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. 155 కేంద్రాల్లో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేసి ప్రతి స్కూల్‌కు ఆహారం పంపిస్తున్నాం. ఇందుకోసం ప్రతి ఏటా రూ.2161 కోట్ల బడ్జెట్ కేటాయించడం హర్షణీయం. ప్రైవేటు స్కూళ్లతో సమానంగా ప్రభుత్వ స్కూళ్లలో సదుపాయాలు కల్పిస్తున్నాం. తాగునీటి కాలుష్యానికి చోటులేకుండా ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నాం. కాలం చెల్లిన గుడ్లు అందే అవకావం లేకుండా ఒక్కో వారం ఒక్కో రంగుతో గుడ్లు అందిస్తున్నాం.

రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధపెట్టి.. సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. అధికారంలోకి రాగానే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. చాగంటి కోటేశ్వరరావును ఎథిక్స్ కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థులకు విలువలు నేర్పిస్తున్నాం. 16 సంవత్సరాలలోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపైనా ప్రత్యేక చర్యలు తీసుకునేలా చొరవ చూపిస్తున్నాం” అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## 108 అంబులెన్స్ సేవల్లో వేగం

# ప్రాణరక్షణలో చంద్రబాబు విజన్

ఆంధ్రప్రదేశ్‌లో అత్యవసర వైద్య సేవలు అనగానే ఒకప్పుడు ప్రజల్లో అనిశ్చితి కనిపించేది. ప్రమాదం జరిగినా,గుండెపోటు వచ్చినా, ప్రసూతి అత్యవసర పరిస్థితివచ్చినా 108 అంబులెన్స్ సమయానికి చేరుతుందా? అనే సందేహముండేది. నేడు ఆంధ్రప్రదేశ్‌లో అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే 108 అంబులెన్స్ సేవలను జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్ది ప్రజల ప్రాణాలకు భరోసా కల్పిస్తోంది.









### నిర్లక్ష్యంనుంచి నమ్మకానికి మార్పు

అత్యవసర సేవల్లో వేగం లేకపోతే ప్రాణనష్టం తప్పదు. గత ప్రభుత్వంలో అంబులెన్సుల కొరత, సిబ్బంది లోపం, స్పందనలో ఆలస్యం వంటి సమస్యలు 108 వ్యవస్థను బలహీనపరిచాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం, వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి సమయపాలన, సాంకేతికత, సేవల విస్తరణపై దృష్టి పెట్టింది.నిర్లక్ష్యానికి బదులుగా ప్రజల్లో నమ్మకాన్ని కలిగించింది కూటమి ప్రభుత్వం.

### సంఖ్యలు చెబుతున్న నిజం

108 సేవల్లో జరిగిన మార్పులను గణాంకాలు స్పష్టంగా చూపిస్తున్నాయి. అంబులెన్సులు 470నుంచి 768కు పెరిగాయి. కొత్త వాహనాలు దాదాపు 300 వచ్చి చేరాయి. అందుబాటులో 731అంబులెన్సు ఉన్నాయి. 37 బ్యాకప్ వాహనాలూ ఉన్నాయి. పట్టణాల్లో 18 నిమిషాలు, గ్రామీణ ప్రాంతాల్లో 23నిమిషాలు, గిరిజన ప్రాంతాల్లో 33 నిమిషాల్లో ఆంబులెన్స్‌లు చేరుతున్నాయి. ఈ లెక్కలు అత్యవసర వైద్యరంగంపై ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. సంఖ్య పెరగడం మాత్రమే కాదు, సేవల నాణ్యత పెరగడం ముఖ్యమైన విషయం.

### మినీ ఆసుపత్రులుగా 108

అంబులెన్స్‌ను కేవలం రవాణా వాహనంగా కాకుండా మినీ వైద్య కేంద్రంగా మార్చడం కీలకమైన నిర్ణయం. వెంటిలేటర్లు, ఈసీజీ, సీపీఆర్పరికరాలు, ఆక్సిజన్ సపోర్ట్, టెలీమెడిసిన్ సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల సంఘటన స్థలంలోనే ప్రాథమిక చికిత్స ప్రారంభమవుతోంది.రోగి ఆసుపత్రికి చేరుకునేలోపే చికిత్స అందడం ప్రాణాలను కాపాడటంలో కీలకంగా మారుతోంది.

### గోల్డెన్ అవర్‌ను కాపాడిన వ్యవస్థ

- అత్యవసర వైద్య సేవల్లో గోల్డెన్ అవర్ అత్యంత కీలకం.
- 2024 తర్వాత సుమారు 10 లక్షలమంది 108 సేవలను వినియోగించారు.
- 7.5 లక్షలమందిని ఆసుపత్రులకు తరలించారు.
- 2.5 లక్షలమందికి అంబులెన్సులోనే చికిత్స అందించారు.
- గత 3 నెలల్లో 9,183 గుండెపోటు బాధితులను రక్షించారు
- ఈ గణాంకాలు అత్యవసర వైద్య సేవలు ప్రాణరక్షణలో ఎంత కీలకంగా మారాయో తెలియజేస్తున్నాయి.

### గ్రామీణ ప్రాంతాలకు జీవనాధారం

గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సేవలు మరింత అవసరం. ఆసుపత్రులు దూరంగా ఉండే ప్రాంతాల్లో 108 సేవలు ప్రాణాధారంగా మారాయి. ప్రసూతి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లోనే డెలివరీ నిర్వహించడం, గుండెపోటు బాధితులకు వెంటనే సీపీఆర్ఇవ్వడం వంటి చర్యలు వేలాది కుటుంబాలను రక్షిస్తున్నాయి. ఇది ప్రజల దగ్గరికి వైద్యం తీసుకెళ్లే పరిపాలనా నమూనా.

### ప్రైవేట్ సేవలకంటే మెరుగైన ప్రజా సేవ

ప్రైవేట్ అంబులెన్సులు ప్రధానంగా రవాణాపైనే దృష్టి పెడితే, 108 సేవలు పూర్తి స్థాయి వైద్య సేవలను అందిస్తున్నాయి. శిక్షణ పొందిన ఈఎంటీలు, రియల్ టైమ్ వైద్య పర్యవేక్షణ, కాల్ సెంటర్ సమన్వయం వంటి అంశాలు ప్రజలకు నమ్మకాన్ని పెంచుతున్నాయి. ఉచితంగా అందుతున్న ఈ సేవలు ప్రజలకు పెద్ద ఉపశమనం.

### గతంతో పోలిస్తే మార్పు స్పష్టం

అత్యవసర వైద్య సేవల్లో పెట్టుబడి, ప్రణాళిక, పర్యవేక్షణ ఉంటేనే వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. ఒక దశలో 108 సేవలు పరిమిత సామర్థ్యంతో నడిచినా, ఇప్పుడు వేగం, సాంకేతికత, విస్తరణతో ముందుకు సాగడం పరిపాలనా దృష్టిలో వచ్చిన మార్పును తెలియజేస్తోంది.ప్రాణాల రక్షణను ప్రాధాన్యంగా తీసుకుంటేనే వ్యవస్థ బలపడుతుందని ఈ మార్పులు చెబుతున్నాయి.

### విజన్‌తో నడిచే పరిపాలన

సంక్షేమం అంటే కేవలం పథకాల ప్రకటనలు కాదు; అత్యవసర సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడే వ్యవస్థలను బలోపేతం చేయడం నిజమైన పరిపాలన. 108 అంబులెన్స్ సేవలను బలోపేతం చేయడం ద్వారా అదే దిశగా ముందడుగు పడింది.

ప్రచారం కంటే పనితీరు, మాటల కంటే సేవ, గణాంకాల కంటే ప్రాణరక్షణ– ఇదే ఈ వ్యవస్థ ఇస్తున్న సందేశం.

**- శాంతి జలసూత్రం,**
**అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

మీడియా సంస్థలపై

## జగన్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

**అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఐజేయూ**

అమరావతి (చైతన్య రథం): జాతీయస్థాయిలో మీడియా సంస్థలు కరప్టయిపోయాయని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, మీడియాలో పక్షపాత ధోరణులగురించి జగన్‌రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని జర్నలిస్టు సంఘాల నేతలు విమర్శించారు. మాజీ సీఎం జగన్ తాజాగా మీడియాపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ.జే.యు) సెక్రటరీ జనరల్ డి సోమసుందర్, ఎపియుడబ్ల్యుజే అధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏచూరి శివ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ఖరారు చేస్తూ పార్లమెంటు ఉభయ సభలలో బిల్లు పాసైన రోజున మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసుకున్న మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఆ సందర్భంగా ఆయన కొన్ని జాతీయ మీడియా సంస్థలు కరప్ట్ అయిపోయాయంటూ చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతి కలిగించాయని, ఆయన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని వారా ప్రకటనలో పేర్కొన్నారు. మీడియాపై తొలినుండీ ఆయనకున్న చులకనభావం ఈ వ్యాఖ్యల ద్వారా మరోసారి బయట పడిందని జర్నలిస్టు సంఘాల నేతలు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడుగా ఉంటూ, స్వయంగా ఒక మీడియా సంస్థకు అధినేతగా ఉంటూ వీలైనప్పుడల్లా మీడియాపై నిందా పూర్వకంగా మాట్లాడటం, చులకన చేయడం ఆమోదయోగ్యం కాదని ప్రకటనలో స్పష్టం చేశారు. మీడియా పక్షపాత ధోరణులతో వ్యవహరిస్తున్నదని వ్యాఖ్యానించడం గురివిందగింజ సామెతను గుర్తుచేస్తున్నదని, అధికారంలో ఉన్నంతకాలం కొన్ని మీడియా సంస్థలను గురిగా చేసుకుని పదేపదే మాటల దాడి చేస్తూ వచ్చిన జగన్ మోహన్ రెడ్డి, ప్రతిపక్షంలో ఉంటూ కూడా తన మాటల ధోరణిని మార్చుకోకపోవడం శోచనీయమని యూనియన్ నాయకులు ఆ ప్రకటనలో ఖండించార.

చైతన్యరథం

# చట్టబద్ధత.. చారిత్రక విజయం!

- పార్లమెంట్‌లో 'అమరావతి' విజయంపై రాష్ట్రంలో హర్షాతిరేకాలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా సారథ్యంలో విశాఖలో బైక్ ర్యాలీ



విశాఖపట్నం, ఏప్రిల్ 04: అమరావతికి రాష్ట్ర రాజధానిగా పార్లమెంటు చట్టబద్ధమైన గుర్తింపు ఇచ్చిన నేపథ్యంలో, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో గాజువాక జంక్షన్ వద్ద భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి నాయకులు, మిత్రపక్షాల కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ ప్రాంతమంతా "జై అమరావతి" నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ.. "అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించడం.. ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్లమంది ప్రజల ఆత్మగౌరవానికి లభించిన చారిత్రాత్మక విజయం" అన్నారు. ఈ చారిత్రక విజయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అచంచల సంకల్పం, దూర దృష్టే కారణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృఢమైన నిబద్ధతతోనే అమరావతికి రాష్ట్ర శాశ్వత రాజధాని స్థానం దక్కిందని నొక్కి చెప్పారు. అత్యంత క్లిష్ట పరిస్థితులలో కూడా, నాయుడు ఏ మాత్రం వెనకడుగు వేయకుండా ప్రజల ఆకాంక్షలకు కట్టుబడి ఉన్నారని పల్లా గుర్తు చేశారు. అమరావతికి చట్ట పరమైన మద్దతు లభించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం,కేంద్ర ప్రభుత్వం అందించిన మద్దతు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఈ మైలురాయిని సాధించడంలో కూటమి శక్తుల సమన్వయం కీలక పాత్ర పోషించిందని పేర్కొంటూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన కృషిని అభినందించారు. గత వైఎస్సార్‌సీపీ పాలనపై తీవ్ర విమర్శలు చేస్తూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్రాన్ని అనిశ్చితిలోకి నెట్టారని, ఇప్పటికీ తన వైఖరిని సరిదిద్దుకోలేదని శ్రీనివాసరావు ఆరోపించారు. నూతన రాజకీయ నాటకాలతో ఆయన మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ, నానాటికీ వివేకవంతులవుతున్న ఓటర్లు ఇటువంటి కథనాలకు ఇకపై ఆమోదం తెలపదని వ్యాఖ్యానించారు.

అమరావతి కేవలం పరిపాలనా రాజధాని మాత్రమే కాదని, అది తెలుగు గుర్తింపునకు, సామూహిక గౌరవానికి ప్రతీకగా పల్లా అభివర్ణించారు. ఏకీకృత రాజధాని అనే దార్శనికతపై విశ్వాసం ఉంచిన రైతుల త్యాగాలు, నిరంతర ప్రజా సమీకరణ ఫలితమే ఈ ఘనతగా పేర్కొన్నారు. భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తంచేస్తూ, ప్రపంచ ప్రమాణాల ఆకాంక్షలతో అమరావతి దేశంలోనే ఒక ప్రముఖ రాజధాని నగరంగా ఆవిర్భవించడానికి సిద్ధంగా ఉందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. భారీ బైక్ ర్యాలీలో కనిపించిన ఉత్సాహం, అమరావతిపై గాజువాక ప్రజలకున్న అచంచలమైన విశ్వాసాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై నిరంతర నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు అభివర్ణించారు.

# జగన్‌రెడ్డి అబద్ధపు లెక్కలు

**ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్**



మంగళగిరి(చైతన్యరథం): అమరావతిపై జగన్‌రెడ్డి అబద్ధపు లెక్కలు వేస్తున్నాడని ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "అమరావతిమీద జగన్‌రెడ్డి చేస్తున్న అబద్ధాపు ప్రచారం గురించి మనంమాట్లాడకపోతే పార్లమెంట్‌లో మన విజయంపూర్తికాదు. పార్లమెంట్‌లో అమరావతి బిల్లు చర్చ జరుగుతున్న నేపథ్యంలో జగన్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర తీశారు. అమరావతి పేరుమీద భయంకర స్కాం జరుగుతుంది. ఇంతకన్నా స్కాం మరొటి ఉండదంటూ వైసీపీ మాట్లాడినప్పటికి ఎవరూ కూడా పట్టించుకోలేదు. ఒకవైపు అమరావతి బిల్లు మీద చర్చ జరుగుతున్న నేపథ్యంలో జగన్‌రెడ్డి మాత్రం విషప్రచారం మాత్రం అపలేదు. జగన్‌రెడ్డికి ఎవరూ స్క్రిప్ట్ రాసి ఇస్తారో తెలియదు కానీ,మీడియా ముందుకు రాగానే అలవోకగా అబద్ధాలు ఆడేస్తాడు. ఒక మాజీ సీఎం,పార్టీకి అధినేత అయిఉండి ఒక అబద్ధపు ప్రచారాలు చేయడం సరికాదు కాదా..? రాజధాని అమరావతిని అవినీతి రాజధానిగా చేయాలని జగన్‌రెడ్డి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తునే ఉన్నాడు. జగన్‌రెడ్డి ప్రచారం.. చదరపు అడుగుకి రూ.14 వేలు ఖర్చు చేస్తున్నారని. వాస్తవానికి అందులో సగంకూడా కూటమి ప్రభుత్వం ఖర్చు చేయట్లేదు. జగన్‌రెడ్డి ఈరకంగా ప్రజలను మోసం చేసేందుకు అనేక రకాలుగా కుట్రలు పన్నుతూనే ఉన్నాడు. మీ పార్టీకి ఓట్లువేయని వారిని పక్కన పెట్టండి. మీ పార్టీకి ఓటు వేసినవారిని కూడా మోసం చేస్తే ఎలా..? పార్లమెంట్ నిర్మాణానికి రూ.1200 కోట్లు అయితే.. 970 కోట్లు ఖర్చు అయిందని జగన్ రెడ్డి అబద్ధపు లెక్కలు చెప్పాడు. పార్లమెంట్‌లోనూ అబద్ధం చెప్పిన ఏకైక పార్టీ వైసీపీనే" అని నీలాయపాలెం దుయ్యబట్టారు.

"ఈ లెక్కలు ఏవీ జగన్‌రెడ్డికి తెలియదు కదా.. ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతాడు.. అబద్ధాలు మాత్రం చెప్పేస్తాడు. పక్క రాష్ట్రాలతో పొల్చుతూ అమరావతిని తిట్టడం తప్ప.. జగన్‌రెడ్డికి వేరే పనేమీ లేదు. అమరావతిలో రూ.4,890కోట్లతో 70లక్షల చదరపు అడుగుల్లో కట్టడాలు జరుగుతున్నాయి. ఒక్కొక్క చదరపు అడుగుకి రూ.6,985లు ఖర్చు అవుతుంది. జగన్‌రెడ్డి నిర్వహించిన ప్రెస్‌మీట్‌లలో ఒకసారి రూ.12వేలు, మరోసారి రూ.14వేలు చెప్పాడు. జగన్‌రెడ్డి దేనిని అధారంగా తీసుకుని చెప్పారో ప్రజలకు తెలియజేయాలి. పార్లమెంట్ ఒక బిల్డింగ్.. నాలుగు అంతస్తులు ఉంటాయి. తెలంగాణ సెక్రటేరియల్ దాదాపు 10అంతస్తులు ఉంటాయి. అమరావతి సెక్రటేరియట్ మాత్రం 5 టవర్లు.. మొదటి 4టవర్లో ఒక్కొక్కటి జీ+40 ఉంటాయి. 5టవర్లో జీ+46 ఉంటాయి. అందులోనే సీఎం కార్యాలయం ఉంటుంది. జగన్‌రెడ్డి ఇలాంటివి బాగా గుర్తుపెట్టుకోవాలి.. ఎందుకంటే జగన్‌రెడ్డి తన జీవితకాలంలో ఇలాంటి కట్టడాలు కట్టలేరు కాబట్టి.అమరావతి మీద ద్వేషం ఎందుకు..? ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తారా..? జగన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను నేలమట్టం చేయాలని చూస్తున్నారు. ఆయనకు విజన్ ఉండదు.. పైకి పోయే శక్తి ఉండదు. ఆలోచన అంతకంటే ఉండదు" అని నీలాయపాలెం దుయ్యబట్టారు.

"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌ను అకాశం అంత ఎత్తుకు తీసుకువెళ్లాలని చూస్తున్నారు. జగన్‌రెడ్డి ఆలోచనలు కనీసం బేస్‌మెంట్ కూడా దాటవు. కానీ, మా ఆలోచన మాత్రం 50వ అంతస్తులో ఉంటాయి. రాష్ట్ర ప్రజలు దయచేసి గమనించాలి. జగన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని మీద అనేక రకాలుగా విషప్రచారం చేస్తున్నారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వైజాగ్‌లో కొండను తవ్వేసి "రుషికొండ ప్యాలెస్" నిర్మాణం చేసుకున్నాడు.దీనికి ఒక్కొక్కచదరపు అడుగుకు రూ.35 వేలు ఖర్చు చేశాడు. కేవలం రూ.240 కోట్లు మాత్రమే ఖర్చు చేశానని పదిసార్లు చెప్పాడు. కానీ, కాగ్ మాత్రం రూ.500 కోట్లకు పైగా ఖర్చు చేశావని రిపోర్టు ఇచ్చింది వాస్తవం కాదా..? నువ్వు కూడా అమరావతిలో నిర్మాణాల ఖర్చు గురించి మాట్లాడుతున్నావా జగన్‌రెడ్డి..? ఏదైనా ప్రెస్‌మీట్ నిర్వహించే ముందు కాస్త గూగుల్ లేదా ఏఐలను వాడండి.. వాస్తవాలు తెలుస్తాయి. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణలో సెక్రటేరియట్ నిర్మాణాన్ని 2021 కోవిడ్ తరువాత మొదలుపెట్టి..2023నాటికి పూర్తి చేశారు. మరి అప్పుడు మీ పాలన సమయంలో ఏమి చేశారో సమాధానం చెప్పాగలరా..? ఇప్పుడు వచ్చి"మావిగన్" అంటూ.. అప్పుడు అధికారంలో ఉండి ఏమిచేశావ్..?అది రాష్ట్ర ప్రజలు గమినించారు కాబట్టే మీరు 11 సీట్లు ఇచ్చారు. అధికారం దిగిపోయిన తరువాత ప్లాన్ బీ అంటున్నావ్. అంటే అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న ప్లాన్ ఏ ఎందుకూ పనికిరాదనే ఉద్దేశ్యమా..? ప్లాన్ బీ అని మాట్లాడే ముందు అమరావతి రైతులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పి మాట్లాడు. మీ పార్టీ నాయకులే మిమ్మల్ని తిడుతుంటే ప్లాన్ బీ అంటే ఏముంది.? పార్లమెంట్‌లో భారత దేశంలోని అన్ని పార్టీలు అమరావతికి మద్దతు పలికితే..వైసీపీ మాత్రం వాకౌట్ చేసింది. దీనిబట్టి అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే.. దేశమంతా ఒకవైపు.. వైసీపీ ఒకవైపు ఉంది" అని విజయకుమార్ ఎద్దేవా చేశారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి జనార్ధన్‌రెడ్డి



గన్నవరం(చైతన్య రథం): రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మానవత్వం చాటుకున్నారు. శనివారం మధ్యాహ్నం కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిన్న అవుటపల్లి బైపాస్ అండర్ పాస్‌వద్ద ఏలూరువైపు వెళ్తున్న బైక్‌ను హైదరాబాద్‌వైపు వెళ్లే లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధ దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఏలూరువైపు వెళ్తున్నమంత్రి ప్రమాదాన్ని గమనించి.. కారు దిగి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. క్షతగాత్రుల పరిస్థితి నిలకడగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## వడగాడ్పులతో జాగ్రత్త

**వాతావరణ శాఖ సూచన**

అమరావతి (చైతన్యరథం):ప్రస్తుతం ఎండలు మండుతున్న తరుణంలో.. ఆదివారం 17మండలాల్లో తీవ్ర వడగాలులు, 32మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. అలాగే సోమవారం నుంచి మూడురోజులపాటు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విభిన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాలవలస, బూర్జ, హిరమండలం, జలుమూరు, లక్ష్మీనర్సుపేట, పాతపట్నం, సారవకోట, సరుబుజ్జిలి; విజయనగరం జిల్లాలో గుర్ల, సంతకవిటి; పార్వతీపురం మన్యం జిల్లాలో పాలకొండ, సీతంపేట మండలాలు; పోలవరం జిల్లా గంగవరం, కూనవరం మండలాలు; తూర్పుగోదావరిజిల్లా గోకవరం మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనము విస్తరించి ఉందని విపత్తుల సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో సోమవారం నుంచి మూడు రోజులపాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. చెట్లకింద నిలబడరాదని హెచ్చరించారు. రైతులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం నెల్లూరు జిల్లా గూడూరులో అత్యధికంగా 41.2 సెంటిగ్రేడ్, అత్యల్పంగా కర్నూలు జిల్లా తోవిలో 39.7 సెంటీగ్రేడ్ చొప్పున ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వెల్లడించారు. ఎండ తీవ్రతపట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడగాలుల వీస్తున్నందున మహిళలు, పిల్లలు, వృద్ధులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలు డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి ఓఆర్ఎస్, ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు మొదలైనవి త్రాగాలని, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని ప్రఖర్ జైన్ సూచించారు.

## 'మహిళల జోలికొస్తే సహించేది లేదు'

మంగళగిరి (చైతన్యరథం): పల్నాడు జిల్లా మాచర్లలో ఇటీవల ఒంటరి మహిళపై జరిగిన అమానుష ఘటనను ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ఖండించారు. ఈమేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధిత మహిళను ఆమె ఫోన్‌లో పరామర్శించారు. అత్యాచార ఘాతుకానికి పాల్పడిన నిందితుడిని వెంటనే గుర్తించి అరెస్టుచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్టు ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత, రక్షణకు సంబంధించిన విషయాల్లో రాజీపడే ప్రసక్తే లేదని తెలిపారు. మహిళల జోలికొస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు.

## మత్స్యకారులకు కూటమి అండ

**కడలూరు బోట్ల అక్రమ చొరబాటును అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు**

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం**

ప్రకాశం/తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ... "కడలూరు బోట్ల అక్రమ చొరబాటును అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిపై సీఎం చంద్రబాబు అత్యున్నత కమిటీని నియమించి సమీక్షిస్తున్నారు. నాలుగు మెకనైజ్డ్ బోట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆదేశించారు" అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల బోట్లు అక్రమంగా మన జలాల్లోకి ప్రవేశించకుండా తీర ప్రాంతంలో మెరైన్ పోలీసులు, డ్రోన్లతో నిరంతరం నిఘా నిర్వహిస్తున్నాం. సీఎం చంద్రబాబు నాయుడు కడలిపుత్రులకు ఏ కష్టం రానివ్వరు. మత్స్యకారులకు వేట నిషేధ భృతి రూ. 20 వేలకు పెంచాం. సబ్సిడీకి వలలు, మోటార్ బోట్లు అందిస్తున్నాం. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ ప్రకటనలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

# రెవెన్యూ సేవల్లో పూర్తి పారదర్శకతే

## ప్రభుత్వ ధ్యేయం : మిరియాల శిరీషాదేవి

- రైతాంగం భూములకు రక్షణ కవచంగా కూటమి సర్కార్
- ప్రభుత్వ రాజముద్రతో పట్టాల పంపిణీ




రంపచోడవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రైతన్నల భూ–ఆస్తుల పరిరక్షణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తుందని ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం లోతట్టు ప్రాంతమైన పాకవెల్తి గ్రామంలో శనివారం మీ భూమి– మీ హక్కు అనే కార్యక్రమాన్ని మండల రెవెన్యూ తహసిల్దార్ అల్లు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమెకు రైతులు గిరిజన సంప్రదాయ పద్ధతిలో ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతులకు అందించే పట్టాదారు పాసుపుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఫోటోతో మంజూరు చేశారని ఎద్దేవా చేశారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్లు ఆస్తి రైతులది అయితే వారి హక్కు పత్రాలపై మాత్రం మాత్రం జగన్ ఫోటో పెట్టుకోవటం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతన్నల ఆస్తులకు ఎలాంటి నష్టం లేకుండా చేయాలన్న సదుద్ధేశముతో రీ–సర్వే చేసి ఆయా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పూర్తి పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులకు ఆయా భూములపై పూర్తి హక్కు పత్రాలు వారికే చెందేలా ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతర ఆమె చేతులు మీదుగా 34 మంది రైతులకు ఈ–పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. పాసు పుస్తకంలో ఎలాంటి తప్పులు వివరాల్లో కానీ విస్తీర్ణంలో కానీ ఉన్నా సరిచేసి రెవెన్యూ అధికారులు అంద జేయాలని సూచించారు. అలాగే రీ–సర్వే కాని గ్రామాల్లో వేగవంతంగా సర్వే ప్రక్రియ పూర్తి చేసి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.

**కార్యకర్తలకు అండగా ఎప్పుడూ ఉంటాం :**

కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన ఆదుకోవడటంలో ముందుతానని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం లోతట్టు గ్రామాల్లో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో అనారోశీగ్యపాలైన పుప్పాల భాస్కరరావును పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎలాంటి కష్టం వచ్చిన ఒక్క ఫోన్ చేయండి అని నేను అందుబాటులో లేకపోయిన మెరుగైన వైద్యసేవలు అందించే ఏర్పాట్లు చేస్తానని భరోసా ఇచ్చారు. సాధ్యమైనంత వరకూ ప్రభుత్వ పరంగా వ్యక్తిగతం గాను సహాయ చర్యలు చేపడతామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. తెలుగుదేశం అంటేనే ఒక కుటుంబమని ఏ ఒక్కరికి కష్టం వచ్చిన అందరమూ కలిసి ఆర్థికంగా, హార్దికంగా, ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు.

# అమరావతి అజేయం

## పాడేరులో గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ




పాడేరు (చైతన్యరథం): అమరావతి ఇక నుంచి అజేయంగా నిలవబోతుందని పాడేరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గిడ్డిఈశ్వరి పేర్కొన్నారు. అమరావతి బిల్లుకు చట్టబద్ధత లభించిన నేపథ్యంలో పాడేరులో తెలుగుదేశంపార్టీ శ్రేణులు గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జై అమరావతి... జై చంద్రబాబు అంటూ నినదించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ... అమరావతిని భవిష్యత్తులో ఎవరూ మార్చలేరని ఆంధ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా పార్లమెంటు సభల్లో దానికి చట్టబద్ధత లభించిందన్నారు. త్వరలో రాష్ట్రపతి ఆమోదంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాబోతుందని చెప్పారు. గత 12 ఏళ్లుగా అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని కావాలని ప్రజలందరూ ఆకాంక్షించారని వారి కలలు కూటమి ప్రభుత్వంతో నెరవేరిందన్నారు. ఈ సందర్భంగా దీన్ని ముందుండి నడిపించిన నారా లోకేష్‌కి ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో అమరావతి ఒక్కటే ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా నిలవబోతోందన్న మాట ఆంధ్రుల్లో ఎంతో సంతోషాన్ని నింపిందని చెప్పారు. ఇకనుంచి భారీస్థాయిలో పెట్టబడులు ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నాయని స్థిరమైన రాజధాని లేకే ఇప్పటి వరకు పెట్టుబడుదారులు అమరావతికి వచ్చేందుకు ఆసక్తి చూపలేదని చెప్పారు. ఎన్నో పోరాటాల ఫలితంగా అక్కడ అమరావతి కోసం తమ భూములను త్యాగం చేసిన రైతుల పోరాటం ఈరోజు ఫలించిందన్నారు.

# అమరావతి చట్టబద్ధతపై గాజువాకలో భారీ బైక్ ర్యాలీ

- జై అమరావతి అంటూ నినాదాలతో మార్మోగిన గాజువాక ప్రాంతం



గాజువాక (చైతన్యరథం): రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలిపిన నేపథ్యంలో గాజువాక జంక్షన్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని “జై అమరావతి” నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... అమరావతికి చట్టబద్ధత లభించడం ఐదుకోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి దక్కిన చారిత్రాత్మక గౌరవమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అచంచల సంకల్పం, దూరదృష్టి నాయకత్వంతోనే అమరావతి శాశ్వత రాజధానిగా స్థిరపడిందన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా ప్రజల ఆకాంక్షలను గౌరవించిన నాయకుడు చంద్రబాబునాయుడునని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం, కేంద్ర ప్రభుత్వం చూపిన సహకారం వల్లే అమరావతికి చట్టబద్ధత లభించిందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మద్దతు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా నిలిచిందని తెలిపారు. కూటమి ఐక్యతతో సాధించిన చారిత్రాత్మక విజయమిదని పల్లా పేర్కొన్నారు. గత వైసీపీ పాలనపై తీవ్రంగా విమర్శిస్తూ, మూడు రాజధానుల పేరుతో రా(ష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టిన జగన్‌రెడ్డి ఇప్పటికీ మారలేదని పల్లా మండిపడ్డారు. “మావిగన్” అంటూ మళ్లీ కొత్త డ్రామాలకు తెరలేపుతూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో మోసపూరిత రాజకీయాలు ఇక ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాకుండా, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పల్లా పేర్కొన్నారు. రైతుల త్యాగాలు, ప్రజల దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా ఈ రోజు సాధ్యమైందని తెలిపారు. ఇప్పుడు అమరావతి దేశంలోనే అగ్రగామి రాజధానిగా, ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ భారీ బైక్ ర్యాలీ ద్వారా గాజువాక ప్రజలు అమరావతిపై తమ నమ్మకాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ఘనంగా వ్యక్తం చేశారని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# నిరుపేదల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో దోహదపడుతుంది

- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. శనివారం చాగల్లు మండలం, చిక్కల గ్రామానికి చెందిన కౌరు విజయ లక్ష్మి రూ.43,700, సంసాని సత్తిపండు రూ.39,073, చిక్కాలపాలెం గ్రామానికి చెందిన కేత రస్మిత రూ.1,54,079 విలువైన చెక్కులు లబ్దిదారుని ఇంటి వద్ద కలిసి అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అడిగిన వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో పాటు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ హరిబాబు, యంత్రప్రగడ బుల్లిబ్బులు, చిటికిన చిన పెంటరావ్, కొండేటి గంగరాజు, ప్రత్తిపతి సాయిబాబా, అయినపర్తి గంగరాజు, పాలపర్తి సత్యనారాయణ, ఉప్పలపాటి రమేష్, కలకంటి రామమూర్తి, వావిలాల ధనుంజయ, దొంగా రామకృష్ణ, బొల్లిన శివ నాగేంద్ర, బొడ్డు కేశవ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో ఎంపీ కలిశెట్టి దంపతులు



రణస్థలం (చైతన్యరథం): శ్రీరామనవమి వారోత్సవాలను పురస్కరించుకొని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వగ్రామం రణస్థలం మండలం, వీ.ఎన్ పురం గ్రామంలో సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో ఎంపీ దంపతులిద్దరూ పీటలపై కూర్చొని కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వర్తించారు. అనంతరం ఎంపీ దంపతులిద్దరూ సీతారాముల కళ్యాణాన్ని చూడటానికి వచ్చిన ప్రజలకు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# పూర్ణా మార్కెట్ అగ్ని ప్రమాదానికి గురైన 16 షాపుల

## యజమానులకు రూ.10 వేల చొప్పున చెక్కుల పంపిణీ



విశాఖపట్నం (చైతన్యరథం): పూర్ణా మార్కెట్‌లో అగ్ని ప్రమాదానికి గురైన 16షాపుల యజమానులకు రూ.10వేల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు... ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్. గత కొన్ని నెలల క్రితం పూర్ణా మార్కెట్లో 16 షాపులు అగ్ని ప్రమాదానికి గురైన నేపథ్యంలో దక్షిణ నియోజకవర్గం సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ సౌత్ ఇన్‌ఛార్జ్ సీతంరాజు సుధాకర్ చేతుల మీదుగా 16 షాపుల యజమానులకు పదివేల రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. గతం లో ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెంటనే సంఘటన స్థలాన్ని సందర్శించి వారికి ధైర్యాన్ని కల్పించడంతో పాటు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పూర్ణా మార్కెట్ అభివృద్ధితో పాటు, నిరంతరం సీసీ కెమెరా ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని గుర్తు చేశారు. వ్యాపారస్తులకు, చిరు వ్యాపారస్తులకు తాను అండగా ఎల్లప్పుడూ ఉంటానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదేవిధంగా మార్కెట్లో స్థానిక దుకాణదారులనుతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. మార్కెట్ పరిసర ప్రాంతాల్లో పర్యటన చేపట్టి స్థానిక లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సిఐలతో మాట్లాడారు. చిరు వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పాత్రుడు, స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన చీఫ్ విప్ జీవీ విదేశీ పర్యటన

### ◆ఘన వీడ్కోలు పలికిన ఎన్.ఆర్.ఐ విభాగం



వినుకొండ (చైతన్యరథం): ఆ(స్టేలియా, న్యూజిలాండ్ పర్యటనలను విజయవంతంగా ముగించుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్వదేశానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా క్రైస్ట్‌చర్చ్‌లో జీవీ ఆంజనేయులు ఆయన కుటుంబ సభ్యులను ఎన్నారై వింగ్ ప్రెసిడెంట్ నల్లదిమ్ము కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా వీడ్కోలు పలికారు. విదేశీ పర్యాటనలో జీవీతో పాటు ఆయన సతీమణి లీలావతి, కుమారుడు హరీష్, కోడలు సత్య హరీష్, మనవడు ఆర్య వీర్ పాల్గొన్నారు. వీడ్కోలుకు ముందు ఏర్పాటు చేసిన ఆత్మీయ అల్పాహార విందులో ప్రవాసాంధ్రులు నేత దంపతులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఇదే వేదికపై జీవీ ఆంజనేయులు కుమారుడు హరీష్ జన్మదిన వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం హోటల్ నుంచి విమానాశ్రయం వరకు 50కి పైగా కార్లతో భారీ ర్యాలీ నిర్వహించిన ప్రవాసాంధ్రులు, తమ అభిమాన నేతకు ఘనమైన సెండాఫ్ ఇచ్చారు. ఈ సందర్భంగా జీవీ. ఆంజనేయులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన గురించి వివరిస్తూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ప్రవాసాంధ్రులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎన్నారైలకు ఏ అవసరం వచ్చినా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# నందిగామలో త్వరలోనే కేంద్రీయ విద్యాలయానికి శాశ్వత భవనాలు : ఎంపీ కేశినేని శివనాథ్

### ●ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి భవన నిర్మాణాలను పరిశీలన



నందిగామ (చైతన్యరథం): నందిగామ కేంద్రీయ విద్యాలయంకు శాశ్వత భవనాల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా చేపడతామని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ తెలిపారు. నందిగామలో కేంద్రీయ విద్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న భవనాలను, శాశ్వత భవనాలు నిర్మాణం చేయనున్న రాఘవాపురంలోని ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి శనివారం ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా తాత్కాలిక భవనాలను పరిశీలించిన ఎంపీ... ఆయా భవనాలలో సౌకర్యాలను ప్రిన్సిపల్ పంకజ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులకు అడ్మిషన్లు వస్తాయో వివరాలు తెలుసుకున్నారు. ఫర్నిచర్, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాల వివరాలు అడిగారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యావకాశాలను మెరుగుపరిచేందుకు నందిగామలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభమైందన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో ఎమ్మెల్యే సౌమ్య కృషి, సహకారం ఉందన్నారు. నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం పార్లమెంటులో సైతం మాట్లాడడం జరిగిందన్నారు. ఇవేమీ తెలియని కొంతమంది అజ్ఞానులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. నందిగామ టీడీపీ శ్రేణులు, ఎమ్మెల్యే సొంత నిధులతో తాత్కాలిక భవనాన్ని కేంద్రీయ విద్యాలయం కోసం ఏర్పాటు చేశారంటూ అభినందించారు. త్వరలోనే కేంద్రీయ విద్యాలయానికి శాశ్వత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.

**తంగిరాల సౌమ్య మాట్లాడుతూ...** నందిగామ ప్రాంత అభివృద్ధికి మరో మైలురాయిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు దారితీసిన కృషిలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ కీలక పాత్ర పోషించారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

# నందిగామలో 72 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నందిగామ (చైతన్యరథం): పట్టణంలోని కాకాని నగర్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమ కార్యాలయంలో 72 మంది లబ్ధిదారులకు రూ.55,06,817 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను కూటమి నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన పేద, బడుగు బలహీన వర్గాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వైద్య చికిత్స కోసం బాధపడుతున్న లబ్ధిదారులు తమను సంప్రదించగా, సిఫారసు లేఖలతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయించి ఈ ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, "జనహితమే మనహితం" అనే ధ్యేయంతో ప్రజలకు అండగా నిలుస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపుదాం

### ◆పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలి : ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



ఇబ్రహీంపట్నం (చైతన్యరథం): సౌరశక్తి వినియోగంపై ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపుదామని, పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సూర్యాంధ్ర ప్రగతి శకటాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ గ్రామంలో పలు గృహాలపై అమర్చిన సౌర విద్యుత్ ఫలకాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం పరిశీలించారు. నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈఎఫ్ఐ) – సూర్యాంధ్ర ప్రగతి రథ శకటాన్ని జెండా ఊపి ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులు ఇళ్లకు అమర్చిన నూతన సోలార్ విద్యుత్తు కనెక్షన్లను ప్రారంభించారు. వారితో మాట్లాడి సౌరవిద్యుత్తు వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా వినియోగదారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... సూర్య ఘర్ యోజన పథకంతో విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి లభించడంతో పాటు పర్యావరణ హిత జీవితానికి ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో అమల్లో ఉన్న పీఎం సూర్యఘర్ – ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా 60 శాతం వరకు రాయితీతో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని విద్యుత్ వినియోగదారులు ఉత్పత్తిదారులుగా మారొచ్చన్నారు. ఇంటి అవసరాలకు ఉపయోగించుకోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మడం ద్వారా అదనపు ఆదాయం కూడా పొందవచ్చని పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ విభాగాధిపతులతో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సమగ్ర సమీక్ష



విజయవాడ (చైతన్యరథం) : శనివారం సాయంత్రం BRTS రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం నందు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జిల్లాస్థాయి అన్ని శాఖల అధికారులతో పాటు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ విభాగాధిపతులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముందు, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అవుట్‌రిచ్ మరియు శాఖల వారీ కీలక పనితీరు సూచికలు (KPI Indicators)పై ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ జిల్లా మేజి(స్టేట్, ఎన్టీఆర్ జిల్లా వారు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, శాఖల పనితీరు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించబడింది. అధికారులు తమ శాఖలకు సంబంధించిన తాజా సమాచారం, ప్రోగ్రెస్ రిపోర్టులు మరియు కార్యాచరణ ప్రణాళికలతో సమావేశానికి హాజరై వివరాలు సమర్పించారు. మౌలిక వసతుల అభివృద్ధిపై సమీక్షిస్తూ ఘంటసాల ఎ.సి. ఆడిటోరియం నిర్మాణం, సింగ్ నగర్ వద్ద రెండో ఫ్లైఓవర్, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల నిర్వహణ, డార్క్ స్పాట్ల గుర్తింపు వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రైల్వే ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, తాగునీటి సరఫరా మరియు పారిశుధ్య అంశాలపై ప్రజలకు నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే పరిష్కరించాలని, నీటి నాణ్యతపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణను మెరుగుపరచాలని చెప్పారు. ఆరోగ్య రంగంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల పనితీరును మెరుగుపరచాలని, డ్రగ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు, శానిటేషన్ డ్రైవ్స్, చెత్త సేకరణ వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

# అమరావతి నగరం కాదు ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం



వినుకొండ (చైతన్యరథం): అమరావతి నగరం కాదు, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో నిర్వహించినటువంటి ఒకటే రాజధాని ఆమోదించిన సందర్భంగా వెల్లటూరు గ్రామంలో తెలుగుతమ్ముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బొడ్డురై సెంటర్ నుంచి రామారావు బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు పూలమాల వేసిన అనంతరం కేకులు కట్ చేసి సంబరాలు జరిపారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పెంటల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రాజధాని చట్టబద్ధతపై సంపూర్ణ బిల్లును బలోపేతం చేసే విధంగా పార్లమెంటు ఉభయ సభలో ఆమోదం పొందటం ఆంధ్రుల గర్వకారణం అని మరియు మన నాయకుడు నారా చంద్రబాబునాయుడుకి ఉన్నటువంటి దూరదృష్టికి నిదర్శనం నిదర్శనమే రాజధాని ఈ రాజధాని అమరావతి ప్రజా రాజధాని అని మనందరి కల, మన పిల్లల భవిష్యత్తు అమరావతి అని దూరదృష్టి గల నాయకత్వం చంద్రబాబునాయుడుని ప్రపంచ పటంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాలని మన నాయకుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు.

# అంపాపురం ప్రజల చిరకాల కోరిక సాకారం చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం):చెరువులు ఊరి ఉమ్మడి ఆస్తులని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరి పైన ఉందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో గత 14 ఏళ్లుగా పూడికతో నిండిపోయి నిరుపయోగంగా మారిన అంపాపురం కోడి కాలవ పునరుద్ధరణ పనులను ఆయన స్థానిక నాయకులు, రైతులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు కాలవ నుంచి గ్రామంలోని మూడు ప్రధాన చెరువులకు నీటిని అందించే ఈ కోడి కాలవ 14 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైంది. స్థానికులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక, ఎమ్మెల్యే తన సొంత నిధులతో గతంలో అందించిన మూడు మోటార్ల సహాయంతో నీటిని లిఫ్ట్ చేసి నేరుగా చెరువులు నిండేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఆక్రమణలకు గురైన చెరువులను స్వయంగా పర్యవేక్షిస్తూ బాగు చేయించి అభివృద్ధి చేయడమే కాకుండా, త్వరలో ఈ చెరువుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అలానే ఎక్కడెక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలో చూసి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# మత్స్యకారులకు అండగా టీడీపీ ప్రభుత్వం

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెల్లడి



కావలి (చైతన్యరథం): కావలి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మత్స్యకారుల సమస్యలు,రాష్ట్ర అభివృద్ధి, రాజకీయ పరిణామాలపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు అన్యాయం జరిగితే సహించబోమని స్పష్టం చేశారు.ఈ నెల 17వ తేదీన రాత్రికి రాత్రే బోట్లను తరలించారని, పాండిచ్చేరి ప్రాంతం నుంచి బోట్ల సంచారం అధికమవుతోందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన హద్దులు దాటుతూ కొన్ని బోట్ల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దీంతో స్థానిక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి బాధను ప్రభుత్వం గమనిస్తోందని చెప్పారు.మత్స్యకారుల రక్షణ కోసం 23 కిలోమీటర్ల పరిధిని దాటి బోట్ల రాకపోకలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మూడు స్పీడ్ బోట్లతో గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. కాకినాడలో ఓ బోటును కొనుగోలు చేసినట్లు, త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగు బోట్లను అందుబాటులోకి తీసుకురానున్నారని వెల్లడించారు. ఏప్రిల్ 15 నుంచి మత్స్యకారులకు మళ్లీ రూ.20,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు బోట్లు కొనుక్కునేందుకు సబ్సిడీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని ప్రతి ఒక్క మత్స్యకారులు వినియోగించుకోవాలని కోరారు. బోగోలు మండలం తాడిచెట్లపాలెం తీర ప్రాంత అభివృద్ధికి రూ.2 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు.అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం చంద్రబాబు నాయుడు చర్చలు జరుపుతున్నారని చెప్పారు. అమరావతిని సాధించడంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు పాత్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, సోమశిల మాజీ చైర్మన్ కల్లగుంట మధుబాబు నాయుడు, మత్స్యకర నాయకులు నాయకులు, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాసులు, వాయిల కనకయ్య, కాటం గారి పోలయ్య,యల్లం గారి తాతయ్య, చిట్టిబాబు, రాము, టీడీపీ సీనియర్ నాయకులు దేవకుమార్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి బడ్జెట్ అవుట్ రీచ్ క్యాంపెయిన్ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు గారు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసలురెడ్డి, ఉడా చైర్మన్ రియాజ్, పీడీసీసీ బ్యాంక్ సీతారామయ్య, తదితరులు.

# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై వైసీపీ నీచరాజకీయం

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధ్వజం



కందుకూరు (చైతన్యరథం): జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో వైసిపి విష ప్రచారం చేస్తోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అర్థం తెలియని సన్నాసులు లాగా ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరగకుండా అడ్డుకోవడం, రాజకీయం చేయటమే జగన్మోహన్ రెడ్డి పని అని ఎద్దేవా చేశారు. సుమారు 290 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి జరిగిందన్నారు. ఆధునిక మౌలిక వసతులన్నీ ఏర్పాటయ్యాయని వెల్లడించారు. 1250 చేపల బోట్లను సురక్షితంగా నిలుపుకోవచ్చన్నారు. ప్రతి ఏటా 41 వేల టన్నుల చేపలు దిగుబడిచేసే అవకాశం ఉందని వివరించారు. తద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాల జీవితాల్లో గొప్ప మార్పు వస్తుందన్నారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైం షిప్ యార్డ్ ఏర్పాటు కాబోతోందని ఇది దేశంలోనే మొట్టమొదటిదన్నారు. సిస్టమ్స్ డెవలప్మెంట్ సెంటర్ కూడా రాబోతోందని సముద్ర సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేసేందుకు 45 కోట్ల పెట్టుబడితో మరో 1000 మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. జువ్వలదిన్నెలో ఇంత పెద్ద పరిశ్రమ వస్తుంటే వైసీపీకి కడుపుమంటగా ఉంది. వారి ఐదేళ్ల పాలనలో ఒక్క హార్బర్ నిర్మాణాన్ని పూర్తి చేయలేదన్నారు. ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారన్నారు. వారి బుద్ధి ఇకనైనా మారకపోతే, ఆ 11 సీట్లు కూడా రావని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు.



గంగవరం మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మధ్యాహ్నం భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా భోజనం నాణ్యతతో పాటు పాఠశాలలో ఏదైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు విద్యార్థుల హాజరు శాతాన్ని సైతం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అన్ని సక్రమంగా ఉన్నట్లు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# మళ్లీ కూటమిదే అధికారమని జగన్‌కు తెలిసిపోయింది!

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




నెల్లూరు (చైతన్యరథం): రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. వినోదం పంచడానికి పాల్ ఉన్నాడని ఆయనతో పడొద్దని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి హితవు పలికారు. అభివృద్ధి సంక్షేమం విస్తృతంగా జరుగుతోందన్నారు. ఇదే అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతుంటే మళ్ళీ కూటమి అధికారంలోకి వస్తుందనే భయంతో జగన్ నోటికి వచ్చింది మాట్లాడుతున్నారన్నారు. మూడు రాజధానులు అన్న జగన్‌కి ఆయన అధికారం లో ఉండేటప్పుడు మావిగన్ గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. అమరావతి కి చట్టభద్రత వస్తే అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్ లో మద్దతు ఇచ్చారని ఒక్క వైసీపీ మాత్రమే దూరంగా ఉందని గుర్తు చేశారు. రాజకీయ భవిష్యత్ లేదని అర్థమయి జగన్‌కు అర్థమయిపోయిందన్నారు. దేశం అంతా అమరావతికి మద్దతునిస్తుంటే, రాష్ట్ర, జాతీయ మీడియా కూడా కరప్షన్ అయిందనడం ఆయన మానసిక స్థితికి అద్దంపడుతోందన్నారు. వీరు తానా అంటే తందాన అంటే మీడియా బాగున్నట్లా. ప్రపంచంలో భారత జాతీయ మీడియాకు గౌరవం ఉందని తెలుసుకోవాలన్నారు. అత్యంత హీనంగా, నీచంగా మీడియా అవినీతి అయింది అని జగన్ మాట్లాడడంపై రాష్ట్ర, జాతీయ మీడియా స్పందించాలన్నారు. జగన్ తీరు చూస్తే పెళ్లికి వెళ్లి దీవించమంటే శాపనార్థాలు పెట్టినట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు.

## 47వ డివిజన్‌లో రోడ్ల మరమ్మతులు ప్రారంభం



నెల్లూరు (చైతన్యరథం): మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు నాయకత్వంలో నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌లో రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు 47వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ పర్యవేక్షణలో, 49వ డివిజన్ అధ్యక్షులు ఉ కాంట్రాక్టర్ బండి ప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. టీడీపీ నాయకులు, స్థానిక బూత్ ఇంచార్జీలు స్థానిక కార్యకర్తలు పాల్గొని పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మధనంబేటి మునిశేఖర్, జనరల్ సెక్రటరీ కలవకుంట భాస్కర్, ఇంచార్జీలుకంచి కృష్ణ, భవాని అశోక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సాయి, నెల్లూరు నవీన్, నీలకంఠం మునికృష్ణ,, మధు తదితరులు స్థానిక నివాసులు కూడా పాల్గొని పనులను సమీక్షించారు.

# కోటంరెడ్డి ఆధ్వర్యంలో విశిష్ట సేవా సర్పంచులకు సన్మానం




నెల్లూరు రూరల్ (చైతన్యరథం): మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన స్పెషల్ ఆఫీసర్ లతో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా ఐదు ఏళ్ళలో గ్రామ ప్రజలకు విశిష్ట సేవలు అందించిన సర్పంచులకు సన్మానం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళులా సాగుతున్నాయన్నారు. గ్రామాలలో ఎక్కడా ఘర్షణలు లేకుండా, కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధి జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో ఎన్నడూ లేని విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతోందన్నారు.



## యర్రగొండపాలెంలో ప్రజాదర్బార్

యర్రగొండపాలెం (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, మేకల వలరాజు యాదవ్, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

జోన్-5 (నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప) చైతన్యరథం

# లోక్‌సభలో అమరావతికి చారిత్రాత్మక ఆమోదం

## అంతర్జాతీయ రాజధాని నిర్మాణానికి కదిలొచ్చిన దేశం : డోన్ ఎమ్మెల్యే కోట్ల ఉద్వేగ ప్రసంగం





డోన్ (చైతన్యరథం): ఆంధ్రుల శతాబ్దాల ఆశయమైన స్వంత రాజధాని కలకు నేటితో శాసన ముద్ర పడిందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ్ర పకాశ్‌రెడ్డి పేర్కొన్నారు.

ఏళ్ల తరబడి సాగిన ఆతృతకు, ఎన్నో తరాల ప్రజలు కలగన్న ఆశయానికి అనుగుణంగా అమరావతి రాజధానికి చట్టబద్ధ స్థాయి కల్పించే పునర్విభజన చట్ట సవరణ బిల్లు పార్లమెంట్ ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిందన్నారు. రాజకీయ రంగు, పార్టీ భేదాలు పక్కనబెట్టి దేశవ్యాప్తంగా లభిందన్నారు. అమరావతి అంతర్జాతీయ ప్రాధాన్యాన్ని మరోసారి రుజువు చేసిందన్నారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని కటింగ్ చేసి, దీపం వెలిగిస్తూ అమరావతి ప్రజల రాజధానిగా గుర్తింపు పొందిన ఈ శు భవార్తను ప్రజలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరావతి మా ఆత్మగౌరవం. తమ తరాల కల, దేశం మొత్తంగా ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చి చట్టబద్ధత కల్పించడం ఆంధ్రుల ఐక్యతకు ప్రతీక. అభివృద్ధి వేగం ఇప్పుడు రెట్టింపు అవుతుందన్నారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి ఇది తొలి అడుగ అన్నారు. డోన్ నుంచి అమరావతి వరకు, ప్రతి ప్రాంతం సమానాభివృద్ధి దిశగా సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని పేర్కొన్నారు. ప్రజలు గతంలో ఎదుర్కొన్న అనిశ్చితులు, ఆందోళనలు ఇవాళ పరిష్కారం అయ్యాయని, అమరావతి అభివృద్ధి పునరుద్ధరణతో పెట్టుబడులు, అవకాశాలు, ఉద్యోగాలు విస్తృతంగా పెరగనున్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి రాజధానిగా చట్టబద్ధంగా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దిశానిర్దేశం చేసే పునర్నిర్మాణ శకానికి నాందిగా నిలుస్తుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# ఘనంగా ముగిసిన కోదండ రాముడి బ్రహ్మోత్సవాలు

ఒంటిమిట్ట (చైతన్యరథం): ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. యాగశాలలో తితిదే పాంచరాత్ర ఆగమ సలహాదారు రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పవిత్ర హోమాలను నిర్వహించారు. మహా పుర్ణాహుతి క్రతువును శాస్త్రోక్తంగా చేపట్టారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గరుడ పటాన్ని అవతనం చేశారు. బ్రహ్మోత్సవాల్లో పాలు పంచుకునే వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారని విశ్వాసం.



# కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ పెద్ద పీట

## బాధిత కుటుంబానికి పార్టీ బీమా చెక్కు అందించిన తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి



తాడిపత్రి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి అన్నారు. పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రమేష్ నాయుడు ప్రమాదవశాత్తు మరణించగా ప్రమాద బీమా కింద రూ. 5 లక్షల సాయం భార్య వాణి ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం ఆ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం గురించి మొదట ఆలోచించి అమలు చేసిన పార్టీ దేశంలో ఒక్క టిడిపి మాత్రమే. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ. 5లక్షల ప్రమాద బీమా అందించడం దేశంలో మొదటిసారిగా ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్థిక సమస్యలతో కార్యకర్తల పిల్లల చదువులు ఆగిపోతే వారిని చదివిస్తోందని, కార్యకర్తలకు వారి పిల్లలకు విద్య, స్వయం ఉపాధి కల్పించటం, కెరీర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అందించటం,వృతిపరమైన ఉద్యోగావకాశాలు కల్పించటం జరుగుతొందన్నారు. పార్టీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న కార్యకర్తలందరికీ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా రాజధాని అమరావతి

## అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి

అనంతపురం (చైతన్యరథం): పార్లమెంట్ ఉభయ సభల నిర్ణయంతో అమరావతికి దక్కిన చట్టబద్ధత ఆంధ్రుల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. చారిత్రాత్మక విజయం అందించిన ఉత్సాహం రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ప్రజా రాజధాని అమరావతికి పట్టిన గ్రహణం వీడిన ఈ శుభతరుణంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన నివాసంలో దీపాలు వెలిగించి తన మద్దతు తెలిపారు. నా రాజధాని అమరావతి అంటూ ప్రతి ఒక్కరూ గర్వించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చేశారన్నారు. వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది ప్రజా ప్రభుత్వం సాధించిన విజయమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం ప్రకటించారు.



# ప్రజా రాజధాని అమరావతి

## జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు



అనంతపురం (చైతన్యరథం): అమరావతి బిల్లుకు ఉభయ సభలలో ఆమోదం లభించడంపై అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం తన నివాసం లో దీపాలు వెలిగించి తమ మద్దతు తెలిపి హర్షాతిరేకాలు తెలియజేశారు. ఇది ప్రజా రాజధాని అని.. నా రాజధాని అమరావతి అంటూ గర్వంగా చాటాలన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం సాధించిన విజయమని పూల నాగరాజు గారు తెలిపారు. ఇందుకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# 40447.64 లక్షల బడ్జెట్‌తో దర్శి అభివృద్ధి

## అవుట్‌రీచ్ కార్యక్రమం విజయవంతం




దర్శి (చైతన్యరథం): నియోజకవర్గంలో 2026, 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టౌన్ వైడ్ ప్రెసిడెంట్ పుల్లెలచెరువు సత్యనారాయణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం దర్శి నియోజకవర్గ అభివృద్ధికి ?40447.64 లక్షల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్ళూరు మండలాల్లో గ్రామీణ అభివృద్ధి, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య మరియు ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రజలకు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. ప్రతి గ్రామానికి నిధులు చేరేలా చర్యలు తీసుకుంటామని, పనులను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ, ప్రజలు చెల్లించే పన్నులను ప్రభుత్వం పథకాల రూపంలో తిరిగి ప్రజలకే అందిస్తున్నదని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ప్రయోజనాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. తదుపరి అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తమ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.

# మిన్నంటిన అమరావతి సంబరాలు

## కూటమి ప్రభుత్వానికి ప్రవాసాంధ్రుల జేజేలు

### మెల్‌బోర్న్‌లో తెలుగు ప్రజల హర్షాతిరేకాలు

**మెల్‌బోర్న్:** ఆంధ్రప్రదేశ్ జీవనాడి, అశేష ప్రజానీక కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నగరంలో ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ఆధ్వర్యంలో భారీ కృతజ్ఞతా సభ నిర్వహించారు. 'ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని' నినాదంతో సాగిన కార్యక్రమంలో ప్రవాసాంధ్రులు పెద్ద ఎత్తున పాల్గొని అమరావతిని శాశ్వత రాజధానిగా సుస్థిరం చేసిన కూటమి ప్రభుత్వానికి జేజేలు పలికారు. రాజధాని అమరావతిపై నెలకొన్న నీలినీడలను తొలగించి అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత సాధించడంలో యువ నేత, మంత్రి నారా లోకేష్ చూపిన చొరవను ఈ సందర్భంగా సభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అమరావతి కోసం పోరాడిన రైతులకు, ప్రజలకు దక్కిన గౌరవమని కొనియాడారు.

ఈ చారిత్రాత్మక నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు లోకేశ్‌లకు ఎన్ఆర్ఐలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అనునిత్యం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. కూటమి ప్రభుత్వం మరో పదేళ్లు కొనసాగితే ఆంధ్రప్రదేశ్ ప్రపంచ స్థాయికి ఎదుగుతుందని అభిలషించారు.

కార్యక్రమంలో సుబ్బారావు లగడపాటి, గోపి నంబాల, సంతోష్ కొల్లిపర, వంశీ తూమాటి, ఏడుకొండలు, అరవింద్, రవీంద్ర, వేమూరి వంశీ, వెంకట్ వట్టిరాజు, నర్మద జొన్నలగడ్డ, మహిధర్, జనసేన సభ్యురాలు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వ కార్యక్రమాలను కొనియాడుతూ వేడుకను దిగ్విజయం చేశారు.



ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సంబరాల్లో పాల్గొన్న టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం సభ్యులు



## బే ఏరియాలో ఎన్ఆర్ఐల విజయోత్సవం

**మిల్పిటాస్ (కాలిఫోర్నియా):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పార్లమెంటు ద్వారా చట్టబద్ధత కల్పించడంపై అమెరికాలోని బే ఏరియా ప్రవాసాంధ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మిల్పిటాస్ పట్టణంలో ఎన్ఆర్ఐలు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఉత్తర అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం పిలుపు మేరకు సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... "అమరావతి అంటే కేవలం ఒక నగరం కాదు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు. రాజధాని కోసం రైతులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ రాజధానులను మార్చడం సాధ్యం కాదని పార్లమెంటు చట్టం స్పష్టం చేసింది. అమరావతి 'అజరామరం' అని ధీమా వ్యక్తం చేశారు.

ప్రముఖ ఎన్ఆర్ఐ నాయకుడు వెంకట్ కోగంటి మాట్లాడుతూ... 'అమరావతికి చట్టబద్ధత లభించడం ప్రజా విజయం. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పక్షాలు దీనికి మద్దతు తెలిపినా ఒక్క వైసీపీ వ్యతిరేకించడం దురదృష్టకరం. జగన్ ఇప్పటికైనా తన విద్వేషాన్ని వీడాలి. బే ఏరియాకు చెందిన మేమంతా అమరావతి ఉద్యమానికి నిరంతరం అండగా నిలిచాము. నేడు ఆ కల సాకార మవ్వడం సంతోషంగా ఉంది' అన్నారు.
ఎన్ఆర్ఐలు కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ్ గుమ్మడి సమన్వయపరిచారు. శ్రీని వల్లూరిపల్లి, బిర్యానీ జంక్షన్ వెంకట్, మోహన్ మల్లెంపాటి, జగదీష్ గింజుపల్లి, భాస్కర్ అన్నే, విజయ్ రెడ్డి జెట్టి, శ్రీనివాస్ వట్టికూటి, సతీష్ అంబటి, తిరుపతిరావు వలివేటి, రవికిరణ్ యేలేటి, నరేందర్‌రెడ్డి యెన్నంరెడ్డి, రాంబాబు మానుకొండ, కిశోర్ తాడికొండ, హరి సన్నిధి, యశస్వి మాధవ, చంద్రశేఖర్, అనంతరాం, వంశీ కందుల, మహేంద్ర కూచిపూడి, మురళి సురం తదితరులు పాల్గొన్నారు.





## అమరావతి అభివృద్ధికి వెన్నుదన్ను

### టీడీపీ ఎన్ఆర్ఐ గల్ఫ్ కౌన్సిల్ భేటీలో నేతల ఉద్ఘాటన

**ఆరు దేశాల ప్రతినిధులతో జూమ్ సమావేశం... అమరావతికి ప్రవాసాంధ్రుల సంఘీభావం**

**గల్ఫ్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మద్దతుగా... దాని అభివృద్ధిలో భాగస్వాములు కావడమే లక్ష్యంగా ఎన్ఆర్ఐ టీడీపీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూమ్ సమావేశం విజయవంతమైంది. గల్ఫ్‌లోని ఆరు దేశాలకు చెందిన ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు, ఏపీఎన్ఆర్‌టీఎస్ ప్రతినిధులు, ప్రవాసాంధ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న అమరావతి ఉద్యమ నేతలు బాలకోటయ్య, అప్పారావు మాట్లాడుతూ... 'అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మాభిమానానికి ప్రతీక. రైతుల త్యాగాలు, ప్రజల దీక్ష వల్లే నేడు అమరావతి చట్టబద్ధత సంతరించుకుంది. ఈ విజయంలో ప్రవాసాంధ్రుల పాత్ర మరువలేనిది' అని స్పష్టం చేశారు. అధ్యక్షత వహించిన ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ మాట్లాడుతూ.. గల్ఫ్ దేశాల్లోని ఎన్ఆర్ఐలు అమరావతి అభివృద్ధికి ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ ఉద్యమాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. ఏపీఎన్ఆర్‌టీఎస్ డైరెక్టర్ (ఆపరేషన్స్, సర్వీసెస్) నాగేంద్రబాబు అక్కిలి మాట్లాడుతూ.. ప్రవాసాంధ్రుల సేవలను ప్రభుత్వం గుర్తిస్తోందని, ప్రతి ఎన్ఆర్ఐకి ప్రభుత్వ అండగా నిలిచేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. సమావేశంలో "జై అమరావతి" నినాదాలు మిన్నంటాయి.





## నెదర్లాండ్స్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం

**ఏపీ సీఎం చంద్రబాబు దిశానిర్దేశంతో టీటీడీ ముందడుగు**

**తిరుమల/నెదర్లాండ్స్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి ఆలయాలు నిర్మించేందుకు టీటీడీ మహా యజ్ఞం చేపడుతోంది. ఇందులో భాగంగా నెదర్లాండ్స్‌లో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతోంది. 33.5 ఎకరాల భూమిని నెదర్లాండ్ ప్రభుత్వం ఇప్పటికే విశ్వహిందూ పరిషత్‌కు అందజేసింది. ఆ భూమిలో రూ.250 కోట్లతో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ నిర్ణయించి టీటీడీ సహకారం కోరింది. గోపురాలు, ప్రాకారాలతో పాటు శిల్ప కళా సౌందర్యం ఉట్టిపడేలా ఆలయాన్ని నిర్మించనున్న నేపథ్యంలో టీటీడీ నుంచి స్థపతి సహకారం అందించాలని విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అశోక్‌కుమార్ సింఘాల్ కోరారు. ఈ విజ్ఞప్తికి టీటీడీ పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష మేరకు ప్రపంచ నలుమూలలా గోవిందనామం మార్మోగాలన్నదే తమ లక్ష్యమన్నారు. నెదర్లాండ్స్‌లో ఆలయ నిర్మాణానికి స్థపతి సహకారంతో ఇతర చర్యలను త్వరితగతిన చేపడతామని ఒక ప్రకటనలో తెలిపారు.






## తెలుగు సంస్కృతికి నీరాజనం

### 'తానా' మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

### సందడి చేసిన ప్రవాస భారతీయులు



**పెన్సిల్వేనియా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో 'పరాభవ' నామ సంవత్సర ఉగాది వేడుకలు పెన్సిల్వేనియాలోని వెస్ట్ చెస్టర్ ఈస్ట్ హైస్కూల్లో అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 1,800 మందికి పైగా తెలుగువారు తమ కుటుంబసభ్యులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.

మధ్యాహ్నం 3.45 గంటలకు ప్రార్థనా గీతంతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సంప్రదాయబద్ధంగా సాగిన పంచాంగ శ్రవణం భక్తులను, అతిథులను విశేషంగా ఆకట్టుకుంది. వచ్చిన వారందరికీ ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. స్థానిక కళాకారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఇండియన్ ఐడల్' ఫేమ్ అనిరుధ్ తన మధురమైన గాత్రంతో సభికులను ఉర్రూతలూగించాడు.

**విశేష ప్రదర్శన:** తానా ఇంటర్నేషనల్ కో–ఆర్డినేటర్ కేపీ చౌదరి (సోంపల్లి) పౌరాణిక ఏకపాత్రాభినయం ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది.

**నిర్వహణ, అతిథులు:**

తానా బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, తానా బెనిఫిట్ కో–ఆర్డినేటర్ వెంకట్ సింగు, సతీష్ తుమ్మల మార్గదర్శకత్వంలో కార్యక్రమం విజయవంతమైంది.

ఈ వేడుకల్లో తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి, న్యూజెర్సీ ప్రతినిధి సుధీర్ నరేపలేపు, న్యూయార్క్ ప్రతినిధి శ్రీనివాస్ భర్తవరపు తదితరులు పాల్గొన్నారు. వారిని మిడ్ అట్లాంటిక్ బృందం ఘనంగా సత్కరించింది.

ఇటీవల నిర్వహించిన చెస్ పోటీల విజేతలకు ట్రోఫీలను బహుకరించారు.

వేడుకలోని మధుర క్షణాలను అద్భుతంగా బంధించిన ఫొటోగ్రాఫర్ అరవింద్ నాగిళ్ల (హీరాక్లిక్స్ ఫోటోగ్రఫీ)కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ఎలైట్ స్పాన్సర్లు డాక్టర్ నాయుడు, డాక్టర్ ప్రమీల మోటుపల్లి, తిరుమల మునుకుంట్ల, సుబ్రహ్మణ్యం ఒసూరు, రామకృష్ణ తాడిశెట్టి, ప్రీమియర్, ప్లాటినం స్పాన్సర్లకు, గ్రాండ్ స్పాన్సర్‌గా వ్యవహరించిన తెలంగాణ స్పైసెస్ కిచెన్ యాజమాన్యానికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన శ్వేత కొమ్మోజు తన వాక్చాతుర్యంతో వేడుకను హుందాగా నడిపించారు. తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా వేడుక నిర్వహించిన మిడ్ అట్లాంటిక్ టీమ్‌ను, సహకరించిన వాలంటీర్లను, దాతలను రవి పొట్లూరి అభినందించారు. వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేసి కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు.





## అట్లాంటాలో...

# తెలుగు వెలుగు

### అంబరాన్నంటిన ఉగాది సంబరాలు

#### మహాలక్ష్మి పోటీలు... మధురమైన సంగీతం

#### ఉగాది పురస్కారాల ప్రదానం... సేవామూర్తులకు ఘన సత్కారం




**అట్లాంటా:** గ్రేటర్ అట్లాంటా తెలుగు అసోసియేషన్ (గాటా) ఆధ్వర్యంలో డీసానా మిడిల్ స్కూల్ వేదికగా ఉగాది సంబరాలు అంబరాన్నంటాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగిన వేడుకలో సుమారు 1500 మందికి పైగా తెలుగువారు తమ కుటుంబ సమేతంగా పాల్గొని సందడి చేశారు. సాయంత్రం నాలుగు నుంచి రాత్రి పది గంటల వరకు సాగిన కార్యక్రమం తెలుగువారి ఐక్యతకు, ఆనందానికి ప్రతీకగా నిలిచాయి. సంప్రదాయ అలంకరణలు, షడ్రుచుల సమ్మేళనం ప్రత్యేక శోభ తెచ్చాయి.

**వ్యాఖ్యానం:** ఎమ్మీలుగా వ్యవహరించిన సౌజన్య, గిరీష్, అనూజి తమ చమత్కారంతో, ఉత్సాహభరితమైన మాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

**సాంస్కృతిక ప్రదర్శనలు:** ఫణి డొక్కా పంచాంగ శ్రవణంతో ప్రారంభమైన ఉత్సవాల్లో కూచిపూడి, ఫోక్ డాన్స్, సినీ నృత్యాలు, సంగీత ప్రదర్శనలు కనువిందు చేశాయి. ముఖ్యంగా చిన్నారుల ప్రతిభా ప్రదర్శనలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి.

**వినోదం:** షాపింగ్ స్టాల్స్, రాఫిల్ డ్రా, రుచికరమైన ఆహార పదార్థాలు ఆహుతులను అలరించాయి.

**ఉగాది పురస్కారాలు:** సమాజానికి విశేష సేవలు అందించిన ఫణి డొక్కా, నీలిమ గడ్డమనుగు, డాక్టర్ ఉదయ్ టాటా, సుధా టాటాలకు ఉగాది పురస్కారాలు అందజేశారు. వారి సేవాభావాన్ని నిర్వాహకులు కొనియాడారు.

వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 'గాటా మహాలక్ష్మి' పోటీ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. మొదటి బహుమతిగా ఒక గ్రాము బంగారు నాణెం, రెండో బహుమతిగా పట్టుచీర, మూడో బహుమతిగా ప్రాచీన నగలను విజేతలు గెలుచుకున్నారు.

**న్యాయనిర్ణేతలు:** అంతర్జాతీయ పేజెంట్ విజేత అనుష్మిత బర్ధన్, గ్లోబల్ యాంకర్ కోమలి, ప్రముఖ గాయని రాగ వాహిని నిష్పక్షపాతంగా విజేతలను ప్రకటించారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన SplashBI, Tanishq సంస్థలకు, రుచికరమైన భోజనం అందించిన Slice N Spice యాజమాన్యానికి 'గాటా' ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






# సవాళ్లను ఎదుర్కొనే రాటుదేలుతున్నాం!

## ఐఐఎం స్నాతకోత్సవంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్



ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతోన్న అనేక సవాళ్లు భారత్ సామర్థ్యాలను పరీక్షిస్తూనే ఉన్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఇతర దేశాల నుంచే కాక, అంతర్గతంగా ఎదురైన ఎన్నో సవాళ్లను మన దేశం విజయవంతంగా ఎదుర్కొందని వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఐఐఎం రాయర్లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడారు."ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను అంగీకరించడంలో కొన్ని దేశాలు ఇబ్బందిపడుతున్నాయి. ఈ పరిణామాలతో ఆ దేశాల్లో వస్తోన్న మార్పులతో ప్రపంచక్రమం మారుతోంది. సరికొత్త సాంకేతికతలు, సవాళ్లు ఈ పోటీ వాతావరణంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రోత్సహించాయి. ప్రపంచంలో ఎన్నో దేశాల్లో కొరవడిన ఆశావాదం మన దగ్గర కనిపిస్తోంది. ఎందుకలా అని మీరు అడగొచ్చు. గత పది సంవత్సరాలు చాలా మెరుగ్గా ఉన్నాయి. అందుకే రాబోయే పది సంవత్సరాలు, ఆ తర్వాత కూడా అలాంటి వాతావరణమే ఉంటుందనే విశ్వాసం కలిగింది. ఇదిలాఉంటే.. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మనది కూడా ఒకటి. ఇటీవల మన సామర్థ్యాన్ని పరీక్షించిన ఎన్నో షాక్‌లు నుంచి విజయవంతంగా బయటపడ్డాం. అది ఎవరూ కాదనలేని విషయం. అలాగే ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న విస్తృత మార్పులకు అనుగుణంగా మన సామర్థ్యాలను పెంపొందించుకోవడం అతి ముఖ్యం" అని విద్యార్థులకు సూచించారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య పశ్చిమాసియాలో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. దాంతో ఇంధన సరఫరాకు తీవ్ర అంటకం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి మాట్లాడారు.

# మీరు చేసిన గాయమే.. నన్ను దృఢంగా మార్చింది!

## ఆప్ నేతలకు ఎంపీ రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్



రాజ్యసభలో ఆన్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చద్దాను తొలగించి.. ఆ స్థానంలో మరో ఎంపీ అశోక్ మిట్టల్‌ను నియమించిన విషయం తెలిసిందే. దీనిపై రాఘవ్ చద్దా తాజాగా స్పందిస్తూ.. 'గాయపడ్డాను.. కాబట్టి మరింత దృఢంగా మారాను అనే ధురంధర్ డైలాగ్‌తో ఆప్‌నకు కౌంటర్ ఇచ్చారు. ఆయన షేర్ చేసిన వీడియోలో.. ఇదంతా అనుకోకుండా. జరిగినది కాదని పథకం ప్రకారమే పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. వారు తనపై మూడు ఆరోపణలు చేశారని.. అందులో ఎటువంటి నిజం లేదని అన్నారు. ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేసినప్పుడు పార్టీ నేతలతో కలిసి బయటకు వెళ్లలేదనే ఆరోపణల్లో నిజం లేదని రాఘవ్ చద్దా పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా తీసుకువచ్చిన తీర్మానంపై తాను సంతకం చేయడానికి తిరస్కరించాననేది కూడా సత్యదూరమన్నారు. మోదీకి భయపడి.. ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడలేకపోతున్నానని తమ పార్టీ నేతలు అంటున్నారని.. ఏ విషయంలో భయపడ్డానో చెప్పాలని సవాలు విసిరారు. జీఎస్టీ, పంజాబ్ నీటి సమస్యలు, భారత రైల్వేలో ఇబ్బందులు వంటి అనేక సమస్యలను సభలో లేవనెత్తానని అన్నారు. ప్రజల తరఫున ప్రభుత్వంతో పోరాడడానికి పార్లమెంటుకు వెళ్లానని.. అంతేకానీ అక్కడ గందరగోళం సృష్టించి, కుర్చీలు విరగ్గొట్టడానికి కాదని అన్నారు. ఈ ప్రశ్నలన్నిటికీ జవాబు చెప్పాలని ఆప్ నేతలను డిమాండ్ చేశారు.

# భారత్ దౌత్యనీతి భేష్ : ప్రధాని మోదీకి కాంగ్రెస్ సీనియర్ నేతల సంఘీభావం

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, దేశంలో ఎల్పీజీ సరఫరాపై మోదీ ప్రభుత్వాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తరచూ విమర్శిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలోని పలువురు సీనియర్ నేతలు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు చర్చలకు దారితీస్తున్నాయి. యుద్ధం విషయంలో సొంత పార్టీ నేతలు రాహుల్ తో విభేదించడం గమనార్హం. అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధం గురించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పలు సందర్భాల్లో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. "విదేశాంగ విధానం విషయంలో ప్రధాని రాజీ పడ్డారు" అంటూ ఆరోపించారు. అయితే, దీనికి భిన్నంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా ఆనంద్ శర్మ, కమల్ నాథ్ వంటి నేతలు తమ అభిప్రాయాలు వ్యక్తపర్చడం చర్చనీయాంశమైంది. "విదేశాంగ విధానం విషయంలో కేంద్రం బాధ్యతాయుతమైన రాజనీతిని ప్రదర్శించింది" అని శశిథరూర్ 'ఎక్స్' ఖాతాలో స్పందించారు."పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై పడి అది సంక్షోభంగా మారకముందే భారత్ దౌత్యపరంగా వ్యవహరించిన తీరును అభినందిస్తున్నా. పరిణతి చెందిన ఆలోచనా విధానం, నైపుణ్యాలతో కూడిన పనితీరుని ప్రశంసిస్తున్నా" అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీమంత్రి ఆనంద్ శర్మ మోదీ సర్కారును మెచ్చుకున్నారు. యుద్ధం విషయంలో కేంద్రం సరైన నిర్ణయాలే తీసుకుంటోందని కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కాంగ్రెస్ నేతల పోస్టులపై భాజపా స్పందిస్తూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. "దేశంలో ఇంధన కొరత లేదని స్వయంగా ప్రతిపక్షంలో ఉన్న సీనియర్ నేతలే అంగీకరించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా ఇంధన కొరతపై జనాల్లో భయాన్ని పుట్టిస్తోంది. ఇలాంటివి ఆపేయాల్సిన సమయం వచ్చింది" అంటూ కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా గట్టిగా బదులిచ్చారు. "రాహుల్ గాంధీ ఓ అవకాశవాది. దేశానికి ఎప్పుడూ వ్యతిరేకంగానే వ్యవహరిస్తారు. అందుకే కాంగ్రెస్ నాయకుల్లో చాలామంది ఆయన్ను వ్యతిరేకిస్తున్నారు" అని భాజపా జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఎద్దేవా చేశారు.

# మహారాష్ట్రలో ఘోర దుర్ఘటన

## కారు బావిలోకి దూసుకెళ్లి 9 మంది దుర్మరణం

కారు బావిలోకి దూసుకెళ్లడంతో ఒకే కుటుంబానికి చెందిన 9 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ విషాద ఘటన మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డిండోరీ ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం శివాజీనగర్లో ఓ ఫంక్షన్‌కు వెళ్ళింది. అక్కడినుంచి తిరిగివస్తుండగా ప్రమాదానికి గురయింది. వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న బావిలో పడిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రెండు క్రేన్లు, గజ ఈతగాళ్ల సాయంతో కారుతో పాటు మృతదేహాలను బావి నుంచి బయటకు తీశారు. ఈ ఘటనలో సునీల్ దత్తు దర్గుడే(32), ఆయన భార్య రేష్మా, మరో కుటుంబసభ్యురాలు ఆశా అనిల్ దర్గుడే(32)తో పాటు వీరి కుటుంబానికి చెందిన ఆరుగురు పిల్లలు మృతి చెందారు. మృతుల్లో పదకొండేళ్ల బాలుడు, 7–14 ఏళ్ల వయసు మధ్యనున్న అయిదుగురు అమ్మాయిలు ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.





# నేను గంగూలీని కాదు.. బెంగాలీని : బీజేపీ నేత లియాండర్ పేస్



టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ ఇటీవల భాజపాలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాను బెంగాలీ వ్యక్తిని కాదంటూ వస్తోన్న విమర్శలపై స్పందించారు. బహిరంగ కార్యక్రమాలకు వెళ్లినప్పుడు తాను బెంగాలీనేనా అని ప్రజలు అడిగితే బాధ కలుగుతుందన్నారు. తన పేరు గంగూలీ కాకపోవచ్చు కానీ.. తాను మాత్రం బెంగాలీనేనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబానికి పోర్చుగీస్ మూలాలు ఉన్నప్పటికీ తాము మాత్రం భారతీయులమేనని పేర్కొన్నారు. తాను కోల్కతాలో పుట్టానని.. తన టెన్నిస్ ప్రయాణం సౌత్ క్లబ్‌లో ప్రారంభమైందని లియాండర్ పేస్ వివరించారు. లా మార్టినియర్ స్కూల్లో చదువుకొన్నానని, కోల్కతాలోని మైదానాల్లోనే ఆడుకొన్నానని అన్నారు. ఈ నగరానికి గొప్ప క్రీడా చరిత్ర ఉందని కొనియాడారు. ప్రస్తుత బెంగాల్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించట్లేదని విమర్శించారు. గతేడాది అర్జెంటీనా ఫుట్బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పర్యటన వేళ కోల్కతా సాల్ట్ స్టేడియంలో చోటుచేసుకొన్న గందరగోళం, నిర్వహణ లోపాలను లియాండర్ పేస్ ఎత్తిచూపారు. అప్పట్లో బెంగాల్ ప్రభుత్వం ఆ ఈవెంట్‌ను సరిగ్గా నిర్వహించనందునే అంత గందరగోళం చోటుచేసుకుందన్నారు. క్రీడా రంగానికి చెందినవారెవరైనా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఉంటే.. పరిస్థితులు భిన్నంగా ఉండేవన్నారు.



# వెల్లివిరిసిన భారత్, ఇరాన్ దౌత్యనీతి

## హార్ముజ్‌ను సురక్షితంగా దాటొస్తున్న ఎల్పీజీ నౌక శాన్వీ

గల్ఫ్ నుంచి ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన మరో నౌక 'గ్రీన్ శాన్వీ.. హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. మరికొన్ని రోజుల్లో ఇక్కడికి చేరుకోనుంది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందించింది. భారత్ స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. "ఎల్పీజీ నౌక 'గ్రీన్ శాన్వీ' విజయవంతంగా హార్ముజ్ జలసంధిని దాటింది. భారత దౌత్యానికి ఇది మరో విజయం" అని గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ పేర్కొన్నారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందిస్తూ.. "శతాబ్దాల క్రితం మా ప్రాంతం నుంచి వచ్చిన వారికి భారత్, ముఖ్యంగా గుజరాత్.. సాదరంగా స్వాగతం పలికాయి. మా చరిత్రలో ఇవి విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఈ సుదీర్ఘ నాగరిక అనుబంధాన్ని పునాదిగా చేసుకుని.. స్నేహం, సహకార సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నాం" అని తెలిపింది. 'గ్రీన్ శాన్వీ' సహా ఇప్పటి వరకు భారత్ జెండాతో కూడిన ఎనిమిది ఇంధన నౌకలు హార్ముజ్ జలసంధిని దాటాయి. ఇంకా 15కుపైగా నౌకలు ఆ ప్రాంతంలో చిక్కుకుపోయాయి. ప్రస్తుతానికి భారత జెండా కలిగిన నౌకలను స్వదేశానికి తీసుకురావడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఇటీవల మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.

# 'బాబ్ అల్ మాండెబ్'.. ఇరాన్ నెక్స్ట్ టార్గెట్ కానుందా?



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు ఎప్పుడో తెలియని అనిశ్చితి ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే హార్మూజ్ దిగ్బంధంతో చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం నెలకొంది. ఇలాంటి నేపథ్యంలో యుద్ధాన్ని విస్తరించేలా ఇరాన్‌నుంచి హెచ్చరికలు వచ్చాయి. తమ నెక్స్ట్ టార్గెట్ 'బాబ్ అల్ మాండెబ్' జలసంధి అని అర్థం వచ్చేలా ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగేర్ గాలిబఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. "అంతర్జాతీయంగా చమురు, ఎల్ఎన్‌జీ, గోధుమలు, బియ్యం, ఎరువుల రవాణాలో ఎంత వాటా బాబ్ అల్ మాండెబ్ మీదుగా వెళ్తోంది? ఏయే దేశాలు, కంపెనీలు ఎక్కువగా లబ్ది పొందుతున్నాయి..?" అని అర్థం వచ్చేలా ఇరాన్ స్పీకర్ తన 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు. ఈ జలమార్గం కూడా మూసుకుపోతే ప్రపంచం మరింతగా కష్టాల్లో కూరుకుపోనుంది. మాండెబ్ జలసంధి.. యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయెజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక నడవాగా మారింది. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌కు మధ్య ద్వారంలా వ్యవహరిస్తోంది. దీని వెడల్పు దాదాపు 30 కి.మీ. మాత్రమే.

**ప్రపంచ వాణిజ్యంలో దీని వాటా ఎంతంటే..?**

ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకల మధ్య మాండెబ్ జలసంధి ఒక గేట్‌వేలా పనిచేస్తోంది. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యంలో 10-12 శాతం దీని గుండానే పయనిస్తోంది. ప్రధాన మార్కెట్ల మధ్య ఎల్ఎన్‌జీ, తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు మాండెబ్ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు అంచనా. మాండెబ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధిస్తే సరకు రవాణా నౌకలు ఆఫ్రికాలోని దక్షిణ భాగం నుంచి పయనించాల్సి వస్తుంది. దీనివల్ల ప్రయాణ సమయంతోపాటు ఖర్చులూ పెరుగుతాయి. మాండెబ్ జలసంధిలో జిబౌటి వైపున అమెరికా భారీ సైనిక స్థావరం ఉంది. కాబట్టి.. దానిని మూసేస్తే అగ్రరాజ్యం నుంచి తీవ్ర ప్రతిఘటన రావొచ్చన్న అంచనాలున్నాయి.

# హర్మూజ్ దాటిన 'గ్రీన్ శాన్వీ'

**నాగరిక అనుబంధానికి కట్టుబడి ఉన్నామన్న ఇరాన్**



గల్ఫ్‌నుంచి ఎల్పీజీ లోడ్ భారత్‌కు బయల్దేరిన మరో నౌక'గ్రీన్ శాన్వీ'..హర్మూజ్ జలసంధిని సుర క్షితంగా దాటింది. మరికొన్ని రోజుల్లో ఇక్కడికి చేరుకోనుంది.ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందించింది. భారత్‌తో స్నేహ సంబంధా లను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. "ఎల్పీజీ నౌక 'గ్రీన్ శాన్వీ' విజయవంతంగా హార్మూజ్ జల సంధిని దాటింది. భారత దౌత్యానికి ఇది మరో విజయం" అని గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ పోస్టుచేశారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సు లేట్ జనరల్ స్పందిస్తూ.. "శతాబ్దాల క్రితం మా ప్రాంతంనుంచి వచ్చిన వారికి భారత్, ముఖ్యంగా గుజరాత్.. సాదరంగా స్వాగతం పలికాయి. మా చరిత్రలో ఇవి విశిష్టస్థానాన్ని కలిగిఉన్నాయి.

ఈ సుదీర్ఘ నాగరిక అనుబంధాన్ని పునాదిగా చేసుకుని..స్నేహం,సహకార సంబంధాలను మరిం త బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నాం" అని తెలిపింది.

'గ్రీన్ శాన్వీ'సహా ఇప్పటి వరకు భారత్ జెండాతో కూడిన ఎనిమిది ఇంధన నౌకలు హార్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా 15కు పైగా నౌకలు ఆ ప్రాంతంలో చిక్కుకు పోయాయి. ప్రస్తుతానికి భారత జెండా కలిగిన నౌకలను స్వదేశానికి తీసుకురావడానికే ప్రాధాన్య మిస్తున్నట్లు ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గా ల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఇటీవల మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.

## దేశంలో దాడులకు కుట్ర?

**ఉగ్రముఠాను అరెస్ట్ చేసిన యూపీ పోలీస్**

దేశంలోని పలుప్రాంతాల్లో దాడులకు కుట్ర పన్నిన ఉగ్ర ముఠాను ఉత్తరప్రదేశ్ పోలీసులు అరెస్టుచేశారు. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలు ఉన్న ట్లు గుర్తించారు. లఖనవూ, గాజియాబాద్.. తదితర ప్రాంతాల్లో రైల్ల రాకపోకలకు అంతరాయం కలిగించి.. పెద్దఎత్తున దాడులు చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలి సింది. విదేశాల నుంచి నిధులు పొందుతున్న ఓ సంస్థ వీరికి సహకరి స్తున్నట్లు పోలీ సులు తెలిపా రు. లఖ్నవూ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే సిగ్నల్ బాక్సు లక్ష్యం చేసుకోవడానికి



మేరఠ్‌కు చెందిన సాకిబ్, మరో ముగ్గురు వ్యక్తులు ప్రయత్నిస్తుండగా వారిని కస్టడీలోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దర్యాప్తులో వారికి ఉగ్ర ముఠాలతో సంబంధం ఉన్నట్లు గుర్తించా మన్నారు. ఉగ్రదాడులకు లక్ష్యంగా చేసుకున్న ప్రాంతా ల ఫొటోలు,వీడియోలను అక్కడి పరిస్థితులను ప్రధాని నిందితుడు సాకిబ్ ఎప్పటికప్పుడు పాక్ హ్యాండ్లర్లకు చేరవేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు.

## లీటరు పెట్రోలుపై రూ.80 తగ్గింపు

**పాక్ కీలక నిర్ణయం**

పశ్చిమాసియా ఘర్షణలు పలు దేశాల్లో ఇంధన సంక్షోభానికి దారితీస్తున్నాయి. దాంతో ఆయా దేశాలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలు పెంచుతుండటంతో సామాన్యులపై భారం పడు తోంది. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమత మవుతోన్న పాకిస్థాన్.. చమురు ధరలు పెంచి విమర్శల పాలైంది. దాంతో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ ధరను రూ.80 పాకిస్థానీ రూపాయలు తగ్గిస్తూ రాత్రికి రాత్రే ప్రకటన చేయాల్సి వచ్చింది. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గురువారం పాక్ ఇంధన ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్‌పై 43శాతం, హైస్పీడ్ డీజిల్‌పై 55శాతం పెంపు ప్రకటించింది. దాంతో పెట్రోల్ ధర 458 పాకిస్థానీ రూపాయలకు పెరిగింది. హెచ్ఎస్‌డీ ధర 520పీకేఆర్కు చేరింది.దీంతో ప్రజలనుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే శుక్రవారం అర్ధరాత్రి షరీఫ్ మాట్లాడుతూ.. "పెట్రోల్‌పై 80 పీకేఆర్ తగ్గిస్తున్నాం. దాంతో లీటర్ ఇకనుంచి 378 పీకేఆర్కే లభిస్తుంది. కనీసం ఒకనెల రోజులపాటు ఈధరలోఎలాంటి మార్పు ఉండ దు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులలే పెట్రోల్ ధరలు పెరుగుదలకు కారణం.అయితే వాటిని నియంత్రణలో ఉంచడానికి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోంది" అని వెల్ల డించారు. హెచ్ఎస్‌డీ పై కూడా లెవీని తొలగించింది.





## బుషెహర్ న్యూక్లియర్ ప్లాంట్ లక్ష్యంగా క్షిపణి దాడి

ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్కేంద్రం లక్ష్యంగా క్షిపణి దాడి జరిగిందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ తెలిపింది. ఇటీవలి కాలంలో ఇది నాలుగో ఘటనగా పేర్కొంది. ఈ క్షిపణి శకలం తగిలి సిబ్బందిలో ఒకరు చనిపోయారని తెలిపింది. ఆ ప్రాంతంలోని భవనం కూడా దెబ్బతిన్నట్లు వివరించింది. ఈ ఘటన న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో రేడియేషను దారి తీయలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ స్పష్టం చేసింది. ఇరాన్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న ఏకైక విద్యుత్ ప్లాంట్ ఇదే కావడం గమనార్హం. తాజా పరిణామాలపై ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రాఫెల్ మరియానో గ్రాస్సీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా భవనాల్లో కీలకమైన పరికరాలుండే అవకాశం ఉందన్నారు. అణు కేంద్రాల సమీప ప్రాంతాలపై ఎన్నడూ దాడి చేయకూడదన్నారు. అణు ప్రమాదం ముప్పును నివారించేందుకు అత్యంత సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నవేళ అణు భద్రత, రక్షణకు కట్టుబడి ఉండటం అత్యంత ప్రాధాన్య అంశమని ఉద్ఘాటించారు.

## సైన్యంలోకి.. సాధారణ ఉద్యోగులు?

**సైనిక బలాన్ని సమీకరిస్తున్న రష్యా**



Russian Defense Ministry (EPA-EFE)

ఉక్రెయిన్‌తో నాలుగేళ్లుగా యుద్ధం కారణంగా దాదాపు 3.25 లక్షలమంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో మళ్లీ తన సైన్యాన్ని బలోపేతం చేసేందుకు అధికారులు కాంట్రాక్టు పద్ధతిలో భారీగా సైన్యాన్ని సమీకరిస్తున్నారు. ఇందుకోసం రహస్య నియామకాలు జరుగుతున్నాయని.. సైనిక శిక్షణ తీసుకున్నవారే కాకుండా వివిధ వర్గాల పౌరులు కూడా రష్యన్ ఆర్మీలో చేరాలని అధికారులు ప్రజలను కోరుతున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. సైనిక సేవల కోసం ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలలోని ఉద్యోగులను నామినేట్ చేయాల్సిందిగా పలు పెద్ద కంపెనీలు, వ్యాపార సంస్థలకు ర్యాజాన్ నగర గవర్నర్ రహస్య నోటీసులు పంపినట్లు బిజినెస్ ఇన్‌సైడర్ వెల్లడించింది.

కంపెనీల్లో పని చేసే ఉద్యోగులను సైనిక అభ్యర్థులుగా షార్ట్ లిస్ట్ చేసి, ఆ జాబితాను సెప్టెంబర్ 20లోగా తమకు పంపాల్సిందిగా ఆయన కోరినట్టు తెలిపింది. నోటీసు ప్రకారం.. సైన్యంలోకి ఎంపిక చేసే అభ్యర్థుల సంఖ్య కంపెనీ పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. 150-300మంది ఉద్యోగులున్న సంస్థలు కనీసం రెండు పేర్లను, 300- 500 మంది ఉద్యోగులున్న సంస్థలు మూడు పేర్లను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొంది. 500 లేదా అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులున్న సంస్థలు ఐదుగురిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ ఆదేశాలు పాటించని కంపెనీలకు పెద్ద మొత్తంలో జరిమానా విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సైనిక సమీకరణ ప్రక్రియను వీలైనంత తొందరగా పూర్తి చేసి, ఎంపిక చేసిన వారిని పోరాటానికి సిద్ధం చేయడానికి రష్యా మిలిటరీ, నేవీ కమాండర్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. శిక్షణ పూర్తైన వెంటనే వారిని యుద్ధంలో భాగం చేసే అవకాశం ఉంది.



## బాక్సింగ్ రింగ్‌లో

# విశ్వరూపం

### ప్రపంచ ఛాంపియన్‌ను మట్టికరిపించిన సురేష్

న్యూఢిల్లీ/ ఉలాన్ బాటర్: మంగోలియా వేదికగా జరుగుతున్న ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2026లో భారత యువ బాక్సర్ విశ్వనాథ్ సురేష్ సంచలనం సృష్టించాడు. శనివారం జరిగిన పురుషుల 50 కేజీల (ఫ్లైవెయిట్) విభాగంలో ప్రపంచ నెం.1, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ అయిన కజకిస్థాన్ బాక్సర్ సంజార్ తాష్కెన్‌బేను ఓడించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు.

మొదటి నుంచీ దూకుడుగా ఆడిన విశ్వనాథ్, తన వేగవంతమైన పంచ్‌లతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఏకపక్షంగా సాగిన ఈ పోరులో 5-0 తేడాతో ఏకగ్రీవ నిర్ణయంతో ఘన విజయం సాధించి... కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. చెన్నైకి చెందిన ఈ యువ బాక్సర్, గతంలో యూత్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కూడా స్వర్ణం గెలిచి తన సత్తా చాటాడు.

టీమ్ ఇండియాలో విశ్వనాథ్‌తో పాటు మహిళల 65 కేజీల విభాగంలో అంకుశిత బోరో, పురుషుల 90+ కేజీల విభాగంలో నరేందర్ బెర్వాల్ కూడా తమ ప్రత్యర్థులను ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు. దీంతో భారత్‌కు మరో మూడు పతకాలు ఖాయమయ్యాయి. నిఖత్ జరీన్, ప్రీతి పవార్ వంటి స్టార్ బాక్సర్లు ఇప్పటికే సెమీస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే.




# ఢిల్లీ క్యాపిటల్స్ 'డబుల్' ధమాకా!

## రిజ్వీ మెరుపు ఇన్నింగ్స్‌తో 6 వికెట్ల తేడాతో గెలుపు

ఐపీఎల్-2026 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తన జోరును కొనసాగిస్తోంది. శనివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. స్టార్ బ్యాటర్ సమీర్ రిజ్వీ (90) మెరుపు ఇన్నింగ్స్‌తో ముంబై బౌలర్లను చిత్తు చేసి ఢిల్లీకి వరుసగా రెండో విజయాన్ని అందించాడు.

**ముంబై బ్యాటింగ్: ఓ మోస్తరు స్కోరు**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (36 బంతుల్లో 51) అర్ధ సెంచరీతో రాణించగా, రోహిత్ శర్మ (26 బంతుల్లో 35), తిలక్ వర్మ (21 బంతుల్లో 28) పర్వాలేదనిపించారు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, నిగమ్, టి.నటరాజన్ తలో వికెట్ పడగొట్టారు.

**రిజ్వీ ఊచకోత.. ఢిల్లీ లక్ష్య ఛేదన**

163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు సమీర్ రిజ్వీ అండగా నిలిచాడు. కేవలం 51 బంతుల్లోనే 90 పరుగులు చేసి ముంబై బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతడికి తోడుగా పాతుమ్ నిస్సాంక (40) విలువైన సహకారం అందించాడు. చివర్లో డేవిడ్ మిల్లర్ (21) మెరుపులు మెరిపించడంతో ఢిల్లీ 18.1 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ముంబై బౌలర్లలో దీపక్ చాహర్, మిచెల్ శాంట్నర్, బాషా... చెరో వికెట్ తీసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

# రాజస్థాన్ 'రాజసం'

## ఉత్కంఠ పోరులో ఆరు పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై గెలుపు

### రవి బిష్ణోయ్ 'నాలుగు' వికెట్ల ధమాకా.. చెలరేగిన జురెల్, జైస్వాల్

అహ్మదాబాద్: ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన హై-స్కోరింగ్ థ్రిల్లర్‌లో రాజస్థాన్ ఆరు పరుగుల తేడాతో విజయం సాధించి వరుసగా రెండో గెలుపును తన ఖాతాలో జమ చేసుకుంది.

**రాయల్స్ భారీ స్కోరు:**
**జురెల్, జైస్వాల్ వీర విహారం**

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 210 పరుగుల భారీ స్కోరు సాధించింది. యువ బ్యాటర్ ధ్రువ్ జురెల్ (42 బంతుల్లో 75: 5 ఫోర్లు, 5 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా, ఓపెనర్ యశస్వి జైస్వాల్ (36 బంతుల్లో 55; 6 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధ సెంచరీతో రాణించాడు. చివర్లో వైభవ్ సూర్యవంశీ (18 బంతుల్లో 31) మెరుపులు మెరిపించాడు. గుజరాత్ బౌలర్లలో కగిసో రబాడ రెండు వికెట్లు తీయగా... సిరాజ్, రషీద్ ఖాన్, ప్రసిద్ధ కృష్ణ, అశోక్ శర్మ తలో వికెట్ పడగొట్టారు.

**ఛేదనలో తడబడిన గుజరాత్:**
**బిష్ణోయ్ స్పిన్ మ్యాజిక్**

211 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్ చివరిదాకా పోరాడి 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 204 పరుగులకే పరిమితమైంది. ఓపెనర్ సాయి సుదర్శన్ (44 బంతుల్లో 73: 9 ఫోర్లు, 3 సిక్సర్లు) ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. జోస్ బట్లర్ (26), రషీద్ ఖాన్ (24), రబాడ (23) పర్వాలేదనిపించారు.



ఆఖరి ఓవర్లో గుజరాత్ విజయానికి 11 పరుగులు అవసరం కాగా రాజస్థాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి కేవలం 4 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీశారు. రాజస్థాన్ బౌలర్లలో రవి బిష్ణోయ్ (4/31) అద్భుత ప్రదర్శనతో గుజరాత్ వెన్ను విరిచాడు. నంద్రీ బర్గర్, రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే తలో వికెట్ తీశారు.

# మీ అండ కావాలి...!

### బీసీసీఐకి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు బహిరంగ విన్నపం

పొరుగు దేశమైన బంగ్లాదేశ్... భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సహకారం కోసం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. గత కొంతకాలంగా ఇరు దేశాల మధ్య నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఇతర కారణాల వల్ల క్రికెట్ సంబంధాల్లో ఏర్పడిన స్తబ్దతను తొలగించేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బీసీసీఐకి అధికారికంగా లేఖ రాస్తూ తన ఆసక్తి వ్యక్తం చేసింది.




బంగ్లాదేశ్ బోర్డు డైరెక్టర్ నజ్ముల్ అబిదిన్ తాజాగా ఈ వివరాలను వెల్లడించారు. బీసీసీఐకి రాసిన లేఖలో ప్రధానంగా ద్వైపాక్షిక సిరీస్‌ల గురించి ప్రస్తావించినట్టు ఆయన తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత జట్టు తమ దేశంలో పర్యటించాలని బీసీబీ కోరింది.

ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ ప్రకారం భారత జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తమకు సహకరించాలని, పర్యటనకు సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని బంగ్లాదేశ్ విన్నవించింది.

గతంలో టి20 ప్రపంచ కప్‌తో పాటు ఐపీఎల్‌లోనూ బంగ్లాదేశ్ ఆటగాళ్ల విషయంలో ఫ్రాంచైజీలు అంతగా ఆసక్తి చూపలేదు. రాజకీయ వైరుధ్యాల వల్ల ఇరు దేశాల క్రికెట్ బంధం కొంత దెబ్బతిన్న మాట వాస్తవం. అయితే బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత భారత్‌తో సంబంధాలు మెరుగుపడుతున్నట్లు కనిపిస్తోంది.

క్రికెట్ సంబంధాల పునరుద్ధరణకు దౌత్యపరమైన చర్చలు కూడా తోడయ్యే అవకాశం ఉంది. ఈ నెల 7, 8 తేదీల్లో బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ ఖలీలూర్ రెహమాన్ భారత్‌లో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ద్వైపాక్షిక అంశాలతో పాటు క్రికెట్ సహకారంపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 5 ఏప్రిల్ 2026 X

# డైరెక్టర్‌గా మారుతున్న యంగ్‌హీరో

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తన సినీ కెరీర్‌లో సరికొత్త అడుగు వేస్తున్నాడు. వరుస విజయాలతో దూసుకుపోతున్న ఆయన, త్వరలో 'రియాలిటీ' అనే చిత్రంతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఇటీవలే దీపావళి బాక్సాఫీస్ వద్ద 'క' వంటి భారీ విజయాన్ని అందుకున్న కిరణ్, తన మార్కెట్ విలువను భారీగా పెంచుకున్నాడు. ఒక అగ్ర నిర్మాతనుంచి ఆయనకు ఏకంగా రూ.10 కోట్లకుపైగా ఆఫర్ రావడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రం మే నెలలో షూటింగ్‌ను ప్రారంభించుకుని, నవంబర్‌లో గ్రాండ్‌గా దీపావళి కానుకగా విడుదలయ్యే అవకాశం ఉంది. కిరణ్ అబ్బవరం కేవలం నటుడిగానే కాకుండా, గతంలో షార్ట్ ఫిల్మ్స్ రాసిన, డైరెక్ట్ చేసిన అనుభవం ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.



మరోవైపు, ఆయన సొంత నిర్మాణ సంస్థలో రూపొందిన 'తిమ్మరాజుపల్లె టీవీ' ఏప్రిల్ 17న విడుదలకు సిద్ధమవుతోంది. నటన, నిర్మాణం మరియు దర్శకత్వం ఇలా కిరణ్ అబ్బవరం ఈ ఏడాది మూడు విభాగాల్లోనూ బిజీగా గడపనున్నాడు. వీటితోపాటు అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం ఒక వెబ్ సిరీస్‌తో ఆయన ఓటీటీలోకి కూడా ఎంట్రీ ఇస్తున్నాడు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ఎదుగుతున్న కిరణ్, దర్శకుడిగా 'రియాలిటీ' సినిమాతో ప్రేక్షకులను ఎలా మెప్పిస్తారోనని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## డెకాయిట్.. సాలిడ్ ట్రీట్?

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం 'డెకాయిట్' థియేట్రికల్ ట్రైలర్ తాజాగా రిలీజ్ చేశారు మేకర్స్. యాక్షన్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కిన చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహించాడు. 'క్షణం', 'గూఢచారి'వంటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్, ఈసారి పూర్తి భిన్నమైన లవ్ స్టోరీ కమ్ యాక్షన్ కథతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇక తాజాగా రిలీజ్ అయిన ఈ ట్రైలర్ గమనిస్తే.. హరి (అడివి శేష్), జూలియట్ (మృణాల్ ఠాకూర్)ల మధ్య గాఢమైన ప్రేమ.. అది నమ్మకద్రోహంగా మారి విడిపోవడం.. మళ్లీ వారు ఒక క్లిష్ట పరిస్థితిలో కలుసుకోవడం.. తిరిగి వారు నేర ప్రపంచంలోకి అడుగు పెట్టడం వంటి సన్నివేశాలు సినిమాపై ఉత్కంఠను పెంచుతున్నాయి. ముఖ్యంగా అడివి శేష్ మేకోవర్ మరియు మృణాల్ ఠాకూర్ నటన హైలైట్‌గా నిలిచాయి.

ఈ చిత్రంలో బాలీవుడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటించడం విశేషం. ఆయనతోపాటు ప్రకాష్ రాజ్, సునీల్‌వంటి స్టార్స్ నటిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న చిత్రం ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్ మరియు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చూస్తుంటే, అడివి శేష్ ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్ ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## రణబాలి.. పూర్తయిన సీమ షెడ్యూల్

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రణబాలి'.. అనంతపూర్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాను సెప్టెంబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అనంతపూర్ షూటింగ్ సమయంలో రాయలసీమ ఫ్యాన్స్‌తో భేటీ అయిన విజయ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి రావడం సొంతూరికి వచ్చిన అనుభూతి కలిగిందన్నాడు. సినిమా 19వ శతాబ్దపు బ్రిటీష్ పాలన కాలంలో (1854 –1878) జరిగిన వాస్తవ చారిత్రక ఘటనల ఆధారంగా రూపొందుతోంది. విజయ్ దేవరకొండ ఇందులో 'రణబాలి'అనే పవర్‌ఫుల్ యోధుడి పాత్రలో కనిపిస్తుండగా, రష్మిక మందన్న 'జయమ్మ' అనే పాత్రను పోషిస్తుంది. పాన్-ఇండియా ప్రాజెక్ట్‌గా వస్తున్న చిత్రంలో హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్రలో నటించడం విశేషం. చారిత్రక నేపథ్యమున్న యాక్షన్ డ్రామా కావడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ వార్ డ్రామా విజయ్ దేవరకొండ కెరీర్‌లో మైలు రాయిగా నిలుస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## మణిరత్నంతో సేతుపతి, సాయి



దర్శకుడు మణిరత్నం డైరెక్షన్‌లో వెర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి, స్టార్ బ్యూటీ సాయిపల్లవి కలిసి నటిస్తున్నట్టు వార్తలు వస్తుండటంతో.. ఈ మూవీపై ఇండస్ట్రీవర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ అయ్యింది. వెండి తెరపై ప్రేమ కథలకు సరికొత్త నిర్వచనం చెప్పే మణిరత్నం, ఈసారి ఒక విలక్షణమైన రొమాంటిక్ డ్రామాను సిద్ధంచేస్తున్నాడట. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రం త్వరలోనే సెట్స్ పైకి వెళ్లేందుకు సిద్ధమవుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా ప్రోమో షూటింగ్‌ను ఈ నెలలోనే పూర్తి చేయాలని చిత్ర బృందం భావిస్తోంది. వేసవి కానుకగా జూన్ నెలలో రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన అధికా రిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది.

మణిరత్నం మార్క్ మేకింగ్‌లో విజయ్ సేతుపతి నటన, సాయిపల్లవి సహజత్వం తోడైతే స్క్రీన్ మీద అద్భుతమైన మ్యాజిక్ రిపీట్ అవుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరు నటీనటులు తమ ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తమకున్న బిజీ షెడ్యూల్స్ మధ్యే ఈప్రతిష్టాత్మక చిత్రం కోసం వారు సమయాన్ని కేటాయించనున్నారు. ఒక సెన్సిబుల్ డైరెక్టర్‌తో ఈ ఇద్దరు టాలెంటెడ్ యాక్టర్స్ జతకట్టడం ఈ ప్రాజెక్టుకు అతిపెద్ద ఆకర్షణగా నిలుస్తోంది.

## అటు రాముడిగా.. ఇటు పరశురాముడిగా..

రణబీర్ కపూర్ ప్రధానపాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న రామాయణ, ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవలే టీజర్ విడుదలై మంచి స్పందన సొంతం చేసుకుంది. తాజాగా ప్రాజెక్ట్ గురించి రణబీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్టు తెలిపారు. ఇందులో రణబీర్ శ్రీరాముడితోపాటు పరశురాముడి పాత్రను పోషిస్తున్నట్టు స్వయంగా వెల్లడించారు."శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితోపాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాదిపాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నాను" అని రణబీర్ తెలిపారు.

**రూ.1000 కోట్ల డీల్ క్యాన్సిల్ చేసిన నిర్మాత!**

ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించి న మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌తో ముందుకు వచ్చిందట. కానీ,నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్టు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్ర బృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్టు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత ప్లాన్ చేస్తున్నట్టు చెబుతున్నారు.



## అనుకున్నట్టే.. వర్కౌటైంది!

'ధురంధర్ 2' చిత్రం ప్రస్తుతం ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో రణవీర్ సరసన నటించిన సారా అర్జున్ ఎంపిక వెనుక ఉన్న ఆసక్తికరమైన విషయాలను కాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ ఛాబ్రా తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. "ఆదిత్యకు చాలామంది హీరోయిన్లు మెసేజ్ చేశారు. రణ్వీర్‌తో జోడీగా నటించేందుకు వారు ఆసక్తి చూపారు. నాకుకూడా ఎన్నో మెసేజ్‌లు వచ్చాయి. ఈ పాత్ర కోసం కొత్తవాళ్లను ఎంపిక చేసుకోవాలని ఆదిత్యకు చాలాస్పష్టంగా చెప్పాను.వేరే సినిమాల్లో చేసిన ఫేమస్ హీరోయిన్లు అయితే ఈ పాత్రకు సరిపోరు అని సినిమా ప్రకటించినప్పుడే చెప్పాను. రణ్వీర్‌సింగ్‌తో ఇంతకు ముందు నటించిన హీరోయిన్ అయితే ప్రేక్షకులు కనెక్ట్ కాలేరని తెలిపాను. ఎందుకంటే ఈ సినిమాలో హీరో పాకి స్థాన్‌కు వెళ్లి అక్కడ ఆమెను కలుస్తాడు. కాబట్టి ప్రేక్షకులకు అది ఒక సర్‌ప్రైజ్‌లా ఉండాలని అనుకున్నాం. ఈ పాత్ర కోసం దాదాపు 1300మందిని ఆడిషన్ చేశాం. చివరకు సారా అర్జున్‌ను ఎంపిక చేశాం" అని ముఖేశ్ తెలిపారు. సారా అర్జున్ గతంలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా మెప్పించినప్పటికీ హీరోయిన్‌గా 'ధురంధర్' మొదటి చిత్రం.

## లోకల్ టైటిల్‌తో సూర్య



తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తున్న లేటెస్ట్ రూరల్ యాక్షన్ ఎంటర్టైనర్ 'కరుప్పు' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఆర్.జె. బాలాజీ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం భారీ అంచనాల మధ్య వేసవి కానుకగా మే14న థియేటర్లలో సందడి చేయనుంది. గ్రామీణ నేపథ్యంతో సాగే పక్కా మాస్ అంశాలతో ఈ సినిమాను తెరకెక్కించినట్టు తెలుస్తోంది. గత కొంతకాలంగా తమిళ చిత్రాలను అదే టైటిల్స్‌తో తెలుగులో విడుదల చేయడంపై ప్రేక్షకుల నుంచి కొంత అసహనం వ్యక్తమవుతోంది. అయితే, ఈ ట్రెండ్‌కు స్వస్తి పలుకుతూ మేకర్స్ ఒక సానుకూల నిర్ణయం తీసుకున్నారు. 'కరుప్పు' చిత్రానికి తెలుగులో 'వీరభద్రుడు' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. నేటివిటీకి ప్రాధాన్యతనిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం తెలుగు ఆడియన్స్‌లో సినిమాపై మంచి ఆసక్తిని కలిగిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో సూర్య సరసన స్టార్ హీరోయిన్ త్రిష నటిస్తుండగా, సాయి అభ్యంకర్ సంగీతాన్ని అందిస్తున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సూర్య మార్క్ యాక్షన్, ఆర్.జె. బాలాజీ మేకింగ్ కలిసి 'వీరభద్రుడు' సినిమాను బాక్సాఫీస్ వద్ద ఏస్థాయిలో నిలబెడతాయో వేచి చూడాలి.